కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 01 మార్చి 2024 11పేజీలు





మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ ₹500

# సబ్బండ వర్గాలకు వరం

# గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకం

## ● పథకాల అమలుపై ప్రజల ఆనందం

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద, నిరుపేద, మధ్యతరగతి సబ్బండ వర్గాల కుటుంబాలకు ఒక వరంల మారుతున్నాయి. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగ కుటుంబాలకు వాగ్దానం చేసినట్లే మంగళవారం పథకాన్ని ప్రారంభించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మహాలక్ష్మి పథకం ప్రారంభంతో 500 రూపాయలకే సిలిండర్ గ్యాస్ అందునుంది. ఈ రెండు పథకాల అమలుతో మండలంలో వేలాది కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

గృహజ్యోతి

ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు



2 లో...



# గతి తప్పుతున్న ప్రభుత్వాసుపత్రి....

# గాడిన పడేనా...?

- ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు
- సమయపాలన పాటించని వైద్యులు
- పేరుకు పెద్ద ఆస్పత్రి, సేవలు మాత్రం శూన్యం

సూర్య,రాయికల్

6 లో...

## ఆస్పత్రి సిబ్బంది రాజవ్వకు వేతనం అందించిన జిల్లా అధికారులు

సూర్య, రాయికల్

ఈనెల 24న "సారు నాకు జీతం ఇప్పియ్యరూ",ఆరు నెలలుగా అందని వేతనం,అవస్థలు పడుతున్న ఆసుపత్రి సిబ్బంది రాజవ్వ" అంటూ "సూర్య" దినపత్రికలో వార్త కథనం ప్రచురితమైంది.దీనికి స్పందించిన జిల్లా వైద్యాధికారులు రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వీపర్ గా పనిచేస్తున్న పట్టణానికి చెందిన పల్లికొండ రాజవ్వ కు తాను పనిచేసిన వేతనానికి గాను 60,000 రూపాయలు రాజవ్వ బ్యాంక్ ఖాతాలో జమ చేశారు.రాజవ్వ యొక్క దీన పరిస్థితిని జిల్లా,రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా వార్త కథనాన్ని ప్రచురించిన "సూర్య' దినపత్రికకు రాజవ్వ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



సూర్య ఎఫెక్ట్

## నేర విచారణ మరింత సమర్ధవంతంగా ఉండాలి

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



సూర్య జగిత్యాల ప్రతినిధి:

నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ (మిగతా 2లో)



## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించండి

- పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు

- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన రామగుండం పోలీస్ కమిషనర్
- రాష్ట్ర సరిహద్దు, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో డ్రోన్ తో ప్రత్యేక నిఘా

సూర్య-గోదావరిఖని:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో ఉన్న మావో యిస్టు పార్టీ ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఇక్కడి పోలీస్ కమిషనర్, ఐజిపి ఎం.శ్రీనివా సులు పర్యటించారు. నీల్వా యి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంచపల్లి ఫెర్రీ పాయింట్, నీల్వాయి (మిగతా 2లో)





# సబ్బండ వర్గాలకు వరం.. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం

*(మొదటి పేజీ తరువాయి)*

మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో 11, 567 గృహ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ప్రభుత్వ పథకాలు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో గ్రామసభలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించింది. ఆధార్ కార్డులను సేకరించి యాప్ లో నిక్షిప్తం చేసిన విషయం తెలిసిందే గృహజ్యోతి పథకం ద్వారా మండలంలో 9663 కుటుంబాలకు ఉచిత విద్యుత్తు వందే అవకాశం ఉంది. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక పోవడంతో రేషన్ కార్డుల కొరకు చాలామంది పేద కుటుంబాల వారు ఎదురుచూస్తున్నారు. ఒక రేషన్ కార్డుకు ఒకే విద్యుత్ కనెక్షన్ కలిగిన వారికే తొలివిడతగా ఉచిత విద్యుత్తు వందే అవకాశం ఉంది. కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తే మరికొన్ని నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు గృహ జ్యోతి పథకము ఉపయోగపడనుంది. మహాలక్ష్మి పథకం సుమారు 6, 426 కుటుంబాలకు మేలు జరగనుంది.

### నిరుపేదలకు ఎంతో ఉపయోగం.

**బంగారు రమేష్ ,కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి.(కాల్వ శ్రీరాంపూర్)**



విద్యుత్ బిల్లు కట్టేందుకు నానా ఇబ్బందులు పడుతున్న నిరుపేదలు మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఎంతగానో ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే అమలు చేస్తుందని విశ్వాసం ప్రజల్లో ఉంది. ప్రజలు నమ్మిన విశ్వాసాన్ని ప్రభుత్వం నిలబెట్టింది. మాటకు కట్టుబడి అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో ఆనందం వెల్లివిరిస్తోంది.

### పథకాలు ప్రారంభించడం ఆనందంగా ఉంది.

**నోముల కిరణ్. గ్రామ యూత్ అధ్యక్షుడు.(ఊషన్నపల్లి)**



పథకాలు ప్రారంభించడం ఆనందంగా ఉంది పేదలకు ఉపయోగపడే మహాలక్ష్మి గృహ జ్యోతి రెండు పథకాలు ప్రారంభించడం ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ మాటకు కట్టుబడి పనిచేసే పార్టీ ఈ రెండు పథకాలు ఎస్సీ ఎస్టీలకు బిసి కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుంది. విద్యుత్ బిల్లులు చెల్లించలేక చీకట్లో ఉంటున్న వారికి ఇది ఒక వరం.

### ప్రజలకు ఉపయోగపడే విధంగా సంక్షేమ పథకాలు.

**-రానవేన రవి. కాంగ్రెస్ నాయకులు**
**మాజీ వార్డు సభ్యులు (ఊషన్నపల్లి)**



బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ తరుణ్ 1200 కు పెంచితే కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా 500 కే గ్యాస్ సిలిండర్ అందించనుంది. పొగ నుంచి మహిళలకు విముక్తి కల్పించనుంది. రాష్ట్రంలోనే ప్రజలందరికీ ఉపయోగపడే రీతిలో సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంలోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తుంది.

### మాటకు కట్టుబడిన ప్రభుత్వం.

**ఓరుగంటి కొమురయ్య గౌడ్. మాజీ సర్పంచ్, (పెద్దరాతుపల్లి)**



ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించగా పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేయగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకమైన గృహజ్యోతి అమలు చేయటం ప్రతిపక్షాల అసత్య ప్రచారానికి చెక్కు పెట్టినట్లు అయింది. ధనిక రాష్ట్రంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది నిధులు కొరత ఉన్న ఇచ్చిన మాట కట్టుబడి పథకాలను అమలు చేస్తున్న తీరు హర్షనీయం.

# బ్లూ కోల్ట్స్ సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి

## - నగదు రివార్డు అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో బుధవారం ఓ వ్యక్తి పురుగుల మందు తాగిన సంఘటనలో ఆ వ్యక్తిని కాపాడిన విషయంలో బ్లూ కోల్ట్స్ సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి అభినందించి రివార్డు ను అందజేశారు. వివరాల ప్రకారం.... వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన కుర్ర సురేష్ ఇంట్లో గొడవపడి పురుగుల మందు తాగాడు. 100 కు డయల్ చేసి సమాచారం ఇవ్వగా బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ జయపాల్, హోంగార్డు కిందన సంపత్ లు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకునే సరికి అపస్మారక స్థితిలో ఉన్న సురేష్ ను కానిస్టేబుల్ జైపాల్ బాధితుడిని భుజాన వేసుకుని సుమారు రెండు కిలోమీటర్ల మేర పొలాల గట్ల మీద గ్రామంలోకి పరిగెడుతూ తీసుకొచ్చి త్వరితగతిన అతడిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అతడు ప్రాణాలను కాపాడగలిగారు. వ్యక్తి ప్రాణాలు కాపాడటంలో త్వరితగతిన స్పందించి పరిస్థితులకు అనుకూలంగా వ్యవహరించి ఒక వ్యక్తికి ప్రాణాలు కాపాడుటకు కృషి చేసిన కానిస్టేబుల్ జైపాల్, హోంగార్డు సంపత్ లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి ప్రత్యేకంగా అభినందించి గురువారం కమిషనరేట్ కేంద్రంలోని కమిషనర్ పోలీస్ కార్యాలయంలో వారికి నగదు రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు పాల్గొన్నారు.

# మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించండి

*(మొదటి పేజీ తరువాయి)*

డిసిపి సుధీర్ కేకన్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్లు ఇతర పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ ప్రాంతంలో పడవలు నడిపే వారితోపాటు చేపలు పట్టే వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు మావోయిస్టు పార్టీకి చెందిన వారి కదలికల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని, ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని, పోలీసులు ఉన్నదే ప్రజలకు సేవ చేయడానికి అనే వాస్తవ విషయాన్ని గమనించాలని సూచించారు. యువత ఉన్నత విద్యను అభ్యసించి, సమాజం గర్వించే విధంగా ఎదగాలని, ఉన్నత చదువులు చదువుకోవడం ద్వారా ప్రభుత్వం ఉద్యోగం, ఇతర ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. యువత ఎట్టి పరిస్థితుల్లో సంఘవిద్రోహక శక్తులకు సహకరించవద్దని, అనవసరపు విషయాలలో తలదూర్చి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. అనంతరం నీల్వాయి నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం పనులను పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక పోలీసు అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన సీపీ మావోయిస్టు ప్రభావిత గ్రామాల వివరాలు, అటవీ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులు, పడవలు నడిపే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సానుభూతి పరులు, మిలిటెంట్స్, మావోయిస్టుల కదలికల పై నిత్యం దృష్టి సారించాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ మారుమూల ప్రాంతాలను సందర్శిస్తూ ప్రజల అవసరాలు, సమస్యలు



తెలుసుకోని చట్టపరిధిలో పరిష్కరించాలని స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. యాంటీ ఎక్స్ట్రమిస్ట్ ఆపరేషన్ లో భాగంగా తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ప్రాణహిత పరివాహక ప్రాంతంలో ప్రత్యేక నిఘా లో భాగంగా మావోయిస్టుల కదలికలు, వారు ఏదైనా సంఘటనలకు పాల్పడే సమాచారం ముందస్తుగా తెలుసుకోవడం కోసం డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంత ప్రజలకు సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణం లో ప్రజలు తమ అమూల్యమైన ఓటు ను స్వేచ్ఛ వాతావరణం లో వినియోగించుకునే పరిస్థితులను తీసుకురావడం జరిగిందని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాబోయే ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో (ఇన్సిడెంట్ ఫ్రీ) ఎన్నికలు జరిగే విధంగా తమ పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయడం జరుగుతుందని వివరించారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు తమ పోలీసులను సంప్రదిస్తే జన జీవన స్రవంతి లో కలిసి కుటుంబ సభ్యులతో ఆనందం గా ఉండవచ్చునని, లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫునుండి వచ్చే అన్ని లాభాలు, ప్రయోజనాలు చేకూరేలా పోలీసు శాఖ అండగా ఉంటుందని సీపీ తెలిపారు. సీపీ వెంట చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, చెన్నూర్ ఇన్స్పెక్టర్ రవీందర్, నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు, కోటపల్లి ఎస్ఐ మహేందర్ తదితరులు ఉన్నారు.

# నేర విచారణ మరింత సమర్థవంతంగా ఉండాలి..

*(మొదటి పేజీ తరువాయి)*

తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డీఎస్పీ లు, సి.ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంబంధించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయధికారులతో సమన్వయం పాటిస్తూ భాదితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. బ్లాక్ స్పాట్స్(రోడ్డు ప్రమాదాల ప్రమాదాలు అధికముగా జరుగు ప్రదేశాలు) గుర్తించి పంచాయతీ రాజ్, ఆర్%డ%బి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణ పై దృష్టి సారించాలని అన్నారు. రాష్ట్ర, జిల్లాల సరిహద్దుల నుండి వచ్చే గంజాయి, సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి రవాణా ను పకడ్బందీగా నియంత్రించాలన్నారు. జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తు ముందుకు సాగుతుంది అన్నారు. వివిధ జిల్లాల నుండి జిల్లాకు వచ్చే గంజాయి మూలలను, కీలక వ్యక్తులను గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో, కళాశాల లో గంజాయి, మత్తు పధార్థాలకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కి లేదా డయల్100 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుంది అన్నారు.లోక్ అదాలత్ దృష్ట్యా పోలీస్ అధికారులు రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో %ూ=% అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డీఎస్పీలు రఘు చందర్, ఉమామహేశ్వర రావు, రంగా రెడ్డి, %ణజ=దీ, జజూ, ూదీ%, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వర రావు, రఫీక్ ఖాన్, సి.ఐ లు, ఎస్.ఐ లు,%ణజ=దీ%, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండగట్టు సీనియర్ సహాయకులు సస్పెండ్

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న శ్రీనివాసచారి 37.80 లక్షల రూపాయలను వ్యాపారస్తుల నుండి వసూలు చేసి ఆలయ ఖాతాలో వేయకుండా సొంతంగా వాడుకున్నట్లు సూర్య దినపత్రికలో ఈ నెల 25న కొండగట్టు ఆలయ ఉద్యోగి చేతివాటం అనే శీర్షిక వార్త ప్రచురితమైంది .. దీంతో ఆలయ ఈవో వెంకటేష్

**సూర్య ఎఫెక్ట్**

ఉన్నతాధికారులు స్పందించి 37 లక్షలు సొంతంగావాడుకున్న సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసాచారిని సస్పెండ్ చేసినట్లు ఆలయ ఈవో వెంకటేష్ తెలిపారు. గురువారం మల్యాల పోలీస్ స్టేషన్లో ఆలయ ఈవో వెంకటేష్ శ్రీనివాసచారి పై ఫిర్యాదు చేశారు.

# వెలిచాల రాజేందర్ రావు ఓ పొలిటికల్ టూరిస్ట్

**- నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిది - బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు ఓ పొలిటికల్ టూరిస్ట్ లాంటి నాయకుడని, ఆయన ప్రజల సమస్యల కోసం ఏనాడూ కొట్లాడింది ఏదీ లేదని , కేవలం అధికారకాంక్షతోనే రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్నారని, ఎన్నికల సమయం లోనే హడావిడి చేస్తూ కనపడతారని, గతంలో పి ఆర్ పి, బి ఆర్ ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ లో అదే హడావిడి చేయడానికి ప్రయత్నం చేస్తు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పై వెలిచాల రాజేందర్ రావు అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ అయోధ్య రాముని అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా ఉందని, రాముని కించపరుస్తూ అనవసర రాజకీయాలు చేస్తుంది కాంగ్రెస్ పార్టేనన్నారు. హిందువుల ఆరాధ్య దైవం అయోధ్య రాముని జన్మస్థలంపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్న వారికి తగిన రీతిలో సమాధా నం చెప్పారని, దీనిని కాంగ్రెస్ నేతలు తమకు ఎందుకు ఆపాదించుకొని, పనికిమాలిన రాజకీ యాలు ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కొంతమంది రాజకీయ అవగాహన లేని వ్యక్తులు , పనికిమాలిన చిల్లర రాజకీయాలు చేసే వాళ్ళు ఎంపీ బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధిని ప్రశ్నిస్తున్నారని, అందుకే చేసిన అభివృద్ధి పనులపై ప్రజలకు చెప్పడానికి ప్రజా హిత తో జనం మధ్యలోకి వెళ్ళామన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బిజెపి మోడీ ప్రభుత్వం, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి పనులు నియోజకవర్గ ప్రజలకు కనబడుతున్నాయి కానీ బిఆర్ఎస్ కాంగ్రెస్ నేతలకు కనబడకపోవడం విచిత్రంగా ఉందన్నారు. కాంగ్రెస్ నేత వెలిచల రాజేందర్ రావు విషయ పరిజ్ఞానం లేకుండా ఎంపీ బండి సంజయ్ కుమార్ గురించి అనవసరంగా మాట్లా డుతున్నారన్నారు. ప్రజలకు ఏరకంగా సేవ చేయలేని వ్యక్తులు ఇప్పుడు రాజకీయాల కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య జమ్మికుంట**



శాస్త్ర సాంకేతిక రంగంతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం జమ్మికుంటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా పరికరాల తయారీ విధానం, వాటి పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మన జీవన విధానంలో అవి ఏ విధంగా ఉపయోగపడుతాయని తెలుసుకున్నారు. హాజీరా అనే 9వ తరగతి విద్యార్థి చంద్రగ్రహణం ఏర్పడే విధానంపై తయారుచేసిన పరికరాన్ని విద్యాశాఖ యూట్యూబ్ చానల్ లో అప్లోడ్ చేయాలని డీఈవోను ఆదేశించారు. చాలా చక్కగా పరికరాలు తయారు చేశారని విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్ముందు మరిన్ని సైన్స్ పరికరాలు తయారు చేసి ప్రతిభ చాటాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హెచ్ఎం, ఉపాధ్యాయులు కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ జనార్దన్ రావు, ఎంఈఓ శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం ఆకుల సదానందం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వగ్రామాలలో యువత సామజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య చొప్పదండి**



మండలంలోని కొలిమికుంట గ్రామానికి చెందిన మాచర్ల మహిపాల్ దంపతులు వారి తండ్రి మాచర్ల చంద్రయ్య స్మారకార్థం స్వంత ఖర్చులతో గ్రామంలోని బృందావన్ కాలనీకి ఏర్పాటు చేసిన స్వాగత తోరణాన్ని ( కమాన్) స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో గ్రామస్తులకు 200 మంచినీటి లోహపు సీసాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంపై మక్కువతో మాచర్ల మహిపాల్ ప్రజలకు సేవచేయాలన్న ఆలోచనతో ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. వారు మున్ముందు మరింతగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని వారికి భగవంతుడు అంతటి శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. అనంతరం మహిపాల్ దంపతులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పురం రాజేశం,ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగన్న, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, తాళ్ళపెల్లి శ్రీనివాస గౌడ్ లతోపాటు బృందావన్ కాలనీవాసులు మాచర్ల నాగరాజు,మాచర్ల నారాయణ, కొమ్మ ఓదెలు, పుత్తూరు తిరుపతి,మోదంపల్లి వెంకటి, లింగయ్య, శంకరు, రవి మాచర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరా పాఠశాలలో ఘరింగా అర్వేష్ 2024 వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని కోర ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు వివిధ రకాల నమూనాలను చేసి శాస్త్రవేత్తలు అందించిన సేవలకు గుర్తుగా వారి పరికల్పనలను మానవ శరీరంలోని బాగాలను వాతావరణ కాలుష్యం నియంత్రణ, బిందు ఇరిగేయిన్ హైడ్రాలిక్ లిఫ్ట్, టెస్లా కాయిల్, భూకంప అప్రమత్త లేఖిని అయోధ్య రామ మందిరం వివిధ రకాల వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహుపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ విద్యార్థులు చేసిన నమూనాలను చూసి వారిలో ఉన్న ఉత్సాహాన్ని ప్రతిభను చూసి ముగ్ధులయ్యారు చంద్రయాన్ - 3 చూసి కోరా పాఠశాల విద్యార్థుల్లో భవిష్యత్ శాస్త్ర వేత్తలు కావాలని ప్రశంసలు తెలియచేశారు. ఇచ్చిన తక్కువ సమయంలో విద్యార్థులు చేసిని వర్కింగ్ మోడల్స్ చూసి ఆనందం వ్యక్తం చేశారు. తదుపరి ప్రదర్శనలో పాల్గొన్ని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియచేశారు.

## దొరై రాజు సేవలు స్ఫూర్తిదాయకం

**- ఈఈ శశిభూషణ్**



**సూర్య, హుజురాబాద్**

ఎస్సారెస్పీ నీటిపారుదల శాఖలో సుదీర్ఘంగా 39 సంవత్సరాలు ప్రజలకు, రైతులకు సేవలందించి పదవి విరమణ పొందిన హుజురాబాద్ పట్టణానికి చెందిన కన్నాన్ దొరైరాజ్ - పద్మావతి సేవలు ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని ఎస్సారెస్పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శశిభూషణ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని కెసి క్యాంపులో గల ఎస్సారెస్పీ ఈఈ కార్యాలయం వద్ద దొరైరాజ్ - పద్మావతిల పదవి విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రానికి చెందిన కన్నాన్ దొరై రాజ్ హుజురాబాద్ ప్రాంతానికి వచ్చి ఎస్సారెస్పీలో లస్కర్ గా ఉద్యోగం చేసి నాలుగు పదుల కాలం పాటు ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులకు, ప్రజలకు నీటిపారుదల శాఖ ద్వారా సుదీర్ఘ సేవలందించి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. అంతేకాక కళాకారునిగా, సామాజిక కార్యకర్తగా కూడా అనేక సేవలు అందించారని అన్నారు. ఈ సందర్భంగా దురై రాజు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈ రాము, అయ్యప్ప సేవా సమితి ట్రస్ట్ నిర్వాహకులు చాడ గంగాధర్ రెడ్డి, ఈదులకంటి రవీందర్ రెడ్డి, బుర్ర నటరాజ్, శివనాధుని వేణు, శ్రీనివాస్, సమ్మయ్య, రమేష్, కుమారస్వామి, కళాకారులు విష్ణుదాసు గోపాలరావు, ప్రతాప శ్రీనివాస్, మిఠాయి రాజు, కరాటే బాబు రావు, ఇంద్రకరణ్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన సిబ్బందికి రివార్డు అందజేసిన పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన కుర్ర సురేష్ ఇంట్లో గొడవపడి పురుగుల మందు తాగాడు. అక్కడ ఉన్నారు గమనించి 100 డయిల్ కు సమాచారం ఇవ్వగా బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ జయపాల్, హోంగార్డు కిందన సంపత్ లు సమాచారం అందిన వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకునే సరికే అపస్మారక స్థితిలో ఉన్న సురేష్ ను, కానిస్టేబుల్ జైపాల్ బాధితుడిని భుజాన వేసుకుని సుమారు రెండు కిలోమీటర్ల మేర పొలాల గట్ల మీద గ్రామంలోకి పరిగెడుతూ తీసుకొచ్చి త్వరితగతిన అతడిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అతడు ప్రాణాలను కాపాడగలిగారు. వ్యక్తి ప్రాణాలు కాపాడటంలో త్వరితగతిన స్పందించి పరిస్థితులకు అనుకూలంగా వ్యవహరించి ఒక వ్యక్తికి ప్రాణాలు కాపాడుటకు కృషి చేసిన కానిస్టేబుల్ జైపాల్ ను, హోంగార్డు సంపత్ లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి ప్రత్యేకంగా అభినందించారు. గురువారం నాడు కమిషనరేట్ కేంద్రంలోని కమిషనర్ పోలీస్ కార్యాలయంలో వారికి నగదు రివార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న వీణవంక మండల వాసి

**సూర్య, వీణవంక**



పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యం 16 వ స్నాతకోత్సవం సందర్భం గా హైదరాబాద్ లోని రవీంద్రభా రతిలో ఎంఏ లింగ్విస్టిక్స్ (భాషా శాస్త్రం) విభాగంలో కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విశ్వకర్మ విద్యార్థి సజ్జనపు మనోజ్ కుమార్ ప్రథమ స్థానం పొందారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరరాజన్, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ తంగేడ కిషన్ రావుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదే భాషా శాస్త్రంలో పి.హెచ్.డి పట్టా పొందుతానని ఆశాభావం వ్యక్తం చేస్తూ హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్ రెడ్డి శ్యామల, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డిపార్ట్ మెంట్ రంగారావు, యూనివర్సిటీ రిజిస్టర్ బట్టు రమేష్, వైస్ ఛాన్స్ లర్ తంగేడ కిషన్ రావు, గవర్నర్ తమిళసై సౌందరరాజన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.

## వీణవంక సమ్మక్క - సారలమ్మ హుండీ లెక్కింపు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో ఫిబ్రవరి నెలలో 21 నుండి 23 వరకు కొనసాగిన సమ్మక్క - సారలమ్మ హుండీ లెక్కింపును గురువారం వీణవంక మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో జిల్లా దేవాదాయ పర్యవేక్షకులు సుప్రియ, ఎండోమెంట్ అధికారి శ్రీనివాస్ తో జాతర కమిటీ నేతృత్వంలో లెక్కించగా రూ. 7,46,016 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రభాకర్, కో ఆప్షన్ నెంబర్ హమీద్, మాజీ ఉప సర్పంచ్ సమ్మిరెడ్డి, బిక్షపతి, మాదాసి సునీల్, చిట్టి, రజాక్, రాజయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు వరం..రివర్స్ మార్టిగేజ్

**సూర్య జగిత్యాల టౌన్**

సీనియర్ సిటిజెన్లకు పోషణ, ఆర్థిక అవసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయ కౌన్సెలింగ్ కేంద్రంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయో వృద్ధుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007నియమావళి 2011 మేరకు తల్లిదండ్రులను పట్టించుకోకుండా, వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి, ట్రిబ్యునల్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట ఉన్న ఆస్తిని బ్యాంకు లో "రివర్స్ మార్టిగేజ్ "చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారన్నారు. ఆ తల్లిదండ్రులు బతికున్నంత వరకు పోషణ ఖర్చులు ఈ రివర్స్ మార్టిగేజ్ ద్వారా ఆ బ్యాంకు నుంచి నెల నెలా అవసరమైన పోషణ, తదితర ఖర్చులకు సరిపడా డబ్బు అప్పుగా పొందే వీలుందని, దీనికి ఎలాంటి వడ్డీ కట్టాల్సిన అవసరం లేదని, ఆ తల్లిదండ్రుల మరణాంతరమే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజెన్లు తీసుకున్న అప్పును వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తేనే ఆ వారసుల పేరిట బ్యాంకు ఆ ఆస్తిని బదిలీ చేస్తుందని, ఆ వారసులు అప్పు చెల్లించడానికి నిరాకరిస్తే అప్పుడు ఆ బ్యాంకు వారు ఆ ఆస్తిని వేలం వేసి విక్రయించగా వచ్చిన డబ్బును అప్పు, వడ్డీ తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వారసులకు అందజేస్తారని తెలిపారు. ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయంగా పరిగణించరని, కాబట్టి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం సంబంధించిన సీనియర్ సిటిజెన్స్ కు లేదని హరి అశోక్ కుమార్ వివరించారు. జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అప్పిలెట్ ట్రిబ్యునల్ చైర్మన్ గా, జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవోలు ట్రిబ్యునల్ చైర్మన్లు గా సీనియర్ సిటీజేన్స్ కేసులను సత్వరం పరిష్కరిస్తుండడం పట్ల హరి ఆశోక్ కుమార్ తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనా థం,



జిల్లా కోశాధికారి వి.ప్రకాష్ ,కౌన్సెలింగ్ అధికారులు పి.సి.హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యద ర్శులు పూసాల ఆశోక్ రావు,కొయ్యడ సత్యనా రాయణ, మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ, సంయుక్త కార్యదర్శి రాజ్ గోపాల్ చారి,విఠల్, పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది సతీష్ రాజ్, కార్యదర్శి మానాల కిషన్, కోశాధికారి సింగం గంగాధర్, ఎం.డి.ఎక్బాల్ ,సయ్యద్ యూసుఫ్ ,నారాయణ ,దేవేందర్ రావు, మురలీ దర్, హన్మాండ్లు వివిధ యువజన సంఘాల ప్రతినిధులు ధోనూరి భూమాచారి,కిరణ్ కుమార్, పద్మ, విజయ ,టీ బీసీ మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,తదితరులు పాల్గొన్నారు.





## మండలంలో బీ ఆర్ ఎస్‌కు బిగ్ షాక్

**:సూర్య మేడిపల్లి/భీమారం**



జగిత్యాల జిల్లా సర్పంచ్‌ల ఫోరం వైస్ ప్రెసిడెంట్,మేడిపల్లి మండల సర్పంచ్ ల ఫోరం ప్రెసిడెంట్, ఈదుల లింగంపేట్ తాజా మాజీ సర్పంచ్ వంగ వెంకటేష్,గ్రామ బీ అర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ కోటగిరి నరేష్‌లు గురువారం రోజు బీ అర్ ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి రాజీనామా పత్రాలను మండల బీ అర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ క్యాథం సత్తిరెడ్డి కి ఇచ్చారు. ఈ సందర్భంగా వంగ వెంకటేష్ మాట్లాడుతూ మండలంలో బీ అర్ ఎస్ పార్టీ కి సరియైన నాయకత్వం లేనందున రాజీనామా చేసినట్లు తెలిపారు.

## వైభవంగా నాగేంద్ర సహిత మానసా దేవి విగ్రహ ప్రతిష్ఠాపన



**సూర్య- కోరుట్ల**

సత్య అభయాంజనేయ స్వామి దేవాలయం లో నిర్వహిస్తున్న ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు నాగేంద్ర సహిత మానసా దేవి యంత్రస్థాపన , కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని గురువారం పట్టణ పురోహితులు పాలేపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గడ్డమీది రాజన్న దంపతులు ముక్క ధర్మరాజు , దామోదర్ భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ డీ ఎఫ్ నిధులు మంజూరు

**సూర్య మేడిపల్లి**



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో మండలంలోని కొండాపూర్ గ్రామం ముదిరాజ్ సంఘ భవనానికి 3లక్షల70వెలు,విలాయతబాద్ గ్రామ ఒడ్డెర కుల సంఘ భవనానికి3 లక్షలు,మేడిపల్లి మండల ముదిరాజ్ శంఘ భవనానికి4లక్షల రూపాయల ఎస్ డీ ఎఫ్ నిధుల ప్రొసీడింగ్స్ కాఫిలను గురువారం రోజు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి చేతుల మీదుగా సంఘాల పెద్ద మనుష్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రెసిడెంట్ ముస్కెం జలంధర్ గౌడ్,మండల బీ సీ సెల్ ప్రధాన కార్యదర్శి స్వామి గౌడ్,యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్ ,మండల వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి,అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు,విలాయతబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వేముల లింబాద్రి,మాజీ సర్పంచ్ ఉరుమడ్ల నర్సయ్య,కంటే పోచయ్య,మంగలి ఏర్రయ్య,మూస్కెం నాగరాజు, మస్కెం కృష్ణ గౌడ్,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎం డీ అన్వర్,నారాయణ గౌడ్,శంకర్ గౌడ్,రాజేశం,క్రాంతి,జంగిలి నరేష్,గంగాధర గణేష్,నారవెని నరేష్,నర్సయ్య, పిట్టల రాజం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.

## విప్ ధిక్కరించిన కౌన్సిలర్లపై వేటు వేయండి

**- రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే, జడ్పి చైర్ పర్సన్**

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా జెడ్పీ సీఈవో,మున్సిపల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఉన్న గౌతమ్ రెడ్డిని వారి కార్యాలయంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో గురువారం కలిశారు. విప్ దిక్కరించిన కౌన్సిలర్లను పదవి నుండి తప్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక కొరకు జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు 29 పార్టీ విప్ జారీ చేయడం జరిగింది అని, ఎన్నిక సందర్భంగా రిటర్నింగ్ అధికారి కౌన్సిలర్లు అందరికీ విప్ విషయాన్ని తెలియజేస్తూ,విప్ దిక్కరించినచో కౌన్సిలర్ పదవి కోల్పోతారని తెలిపారన్నారు. విప్ ధిక్కరించిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అందరినీ తొలగించాలని అనర్హత కలిగిన కౌన్సిలర్ ల ద్వారా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఎన్నికను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు బద్దం లతా జగన్ మోహన్ రెడ్డి, వొద్ది శ్రీలత రామ్మోహన్రావు, కూసరి అనిల్, బాలే లతా శంకర్, బోడ్ల జగదీష్, పిట్ట ధర్మరాజు, ఆవారి శివకేసరి బాబు,జుంబర్తి రాజ్ కుమార్, కూతురు రాజేష్ ,కోలగాని ప్రేమలత సత్యం ,కప్పల శ్రీకాంత్,కూతురు పద్మ శేకర్,కోరే గంగమల్లు,క్యాథాసు నవీన్,గుర్రం రాము,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు ఓల్లెం మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## తపోవన్ హైస్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బైపాస్ రోడ్ లో గల తపోవన్ హైస్కూల్లో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో తమ పాఠ్య పుస్తకాలలో ఉన్నటువంటి అన్ని ప్రయోగాలను, వారు తయారు చేసినటువంటి ఎన్నో ఆవిష్కరణలను ప్రదర్శించారు. విద్యార్థులు పోషకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. తదుపరి ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బహుమతుల తో కరస్పాండెంట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్, ప్రిన్సిపల్ శ్వేత, సైన్స్ ఉపాధ్యాయులు రాజేష్, మాధవి, పోషకులు, విధ్యార్థులు పాల్గొన్నారు..

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి వాణీ

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వాణీ గురువారం తనిఖీ చేశారు, ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అన్ని వ్యవసాయ ఎరువుల దుకాణం యజమానులు రిజిస్టర్లు సక్రమంగా ఉంచాలని ఆదేశించారు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు రసీదులు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా మండలం లోని ఐలాపూర్ గ్రామం లోని జీరో టిల్లేజ్ మొక్కజొన్న పంటను సందర్శించారు, మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు వలన ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున ఇమామెక్టిన్ బెంజోఏట్ లేదా కోరాజెన్ ఏదైనా ఒక మందును పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాణీ తో పాటు , మండల వ్యవసాయ అధికారి నాగమణి , %రాజుూ% మమత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణా లను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మండలం లోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వాణీ గురువారంతనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఎరువుల డీలర్లకు అన్ని రిజిస్టరు సక్రమంగా ఉండాలని ఆదేశించారు, రైతులకు రసీదులు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా మండలం లోని ఐలాపూర్ గ్రామం లోని జీరో టిల్లేజ్ మొక్కజొన్న పంటను సందర్శించారు, మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు వలన ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున ఇమామెక్టిన్ బెంజోఏట్ లేదా కోరాజెన్ ఏదైనా ఒక మందును పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి , AEO మమత రైతులు పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ధరఖాస్తు చేసుకోండి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా లోని వివిధ మండలాల్లో మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేఖ్ యాస్మిన్ భాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమారం మండలం వెంకట్రావు పేట, బుగ్గారం మండలం గోపులాపూర్, ధర్మపురి మండలం రాయపట్నం, జైన, ఎండపల్లి మండలం గుల్ల కోట, ఇబ్రహీంపట్నము మండలం వేముల కుర్తి, ఎర్దండి, జగిత్యాల రూరల్ మండలం అంతర్గం, కథలాపూర్ మండలం ఇప్పపల్లి, కొడిమ్యాల మండలం నమిలికొండ, మల్లాపూర్ మండలం రేగుంట, మొగిలిపేట, రాఘవపేట, మేడిపల్లి మండలం వల్లంపల్లి, మెట్పల్లి మండలం చౌలామద్ది, మెట్ల చిట్టాపూర్, పెగడపల్లి మండలం మద్దులపల్లి ఎక్స్ రోడ్డు వద్ద మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ఆసక్తి గల అభ్యర్థులు తమ ధరఖాస్తు ఫారాలను ఆన్ లైన్ లో అప్లై చేసి ఆయా తహసీల్దార్ కార్యాలయాల్లో అప్పగించాలన్నారు.

# 'ఖని' ప్రెస్ క్లబ్ డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**
ఇక్కడి ప్రెస్ క్లబ్ నూతన సంవత్సరం డైరీ ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గురువారం ఆవిష్కరించారు. ఈ మేరకు ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించడానికి తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలోని జర్నలిస్ట్ లకు ఇళ్ళ స్థలాల కేటాయింపునకు తాను కృషి చేస్తానని, ప్రెస్? క్లబ్? అభివృద్ధికి కూడా తగిన విధంగా సహకారం అందిస్తానని చెప్పారు. రామగుండం నియోజకవర్గాన్ని అన్ని మౌళిక సదుపాయాలతో



సుందరంగా తీర్చిదిద్దడానికే కృషి చేస్తున్నానని, ఇప్పటికే సీఎంను ఒప్పించి రూ.130కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు వివరించారు. నియోజవర్గంలో చాపకింద నీరులా వ్యాపిస్తున్న గంజాయిని సప్లై చేస్తున్న వారిపై, వినియోగిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, రామగుండం మున్సిపల్ కమీషనర్ సిహెచ్.శ్రీకాంత్, వన్ టౌన్ సిఐ ఏ.ఇంద్రసేనా రెడ్డి, ప్రెస్ క్లబ్ తొలి అధ్యక్షులు అల్లెంకి లచ్చయ్య, ప్రధాన కార్యదర్శి పందిల్ల శ్యామ్ సుందర్, కోశాధికారి గడ్డం శ్యామ్?కుమార్?తో పాటు అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు. అదేవిధంగా డైరీని ఆవిష్కరించుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని క్లబ్ వ్యవస్థాపకులు అల్లెంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, జక్కం మారుతి, శ్రీదాస్యం లక్ష్మయ్య, పారుపెల్లి రాజలింగం, పిట్టల మొండయ్య ను అతిథులు ఆత్మీయంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

## విద్యార్థులను అభినందించిన డిఈఓ.

**సూర్య పెద్దపల్లి**



తెలంగాణ ఆంగ్ల భాష ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్పెల్విజార్డ్ పోటీలో నంది మేడారం ప్రభుత్వ పాఠశాల 8వ తరగతి విద్యార్థి జోషిత, కేజీబీవీ అంతర్గాం పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని అక్షర రెండవ స్థానంలో బహుమతి గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులను ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వంగ అశోక్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి మాధవి గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఎంఓ నాగరాజు, జడ్పీహెచ్ఎస్ నంది మేడారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత, గైడ్ టీచర్ రాజ్ కుమార్, లత, జడ్పిహెచ్ఎస్ అప్పన్నపేట ఆంగ్ల ఉపాధ్యాయులు కనకయ్య, సిఆర్పీ తిప్పని తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. తెలుగు హిందీ ఉర్దూ అరబిక్ మొదలగు ద్వితీయ శ్రేణి భాషల పరీక్షకు 5188 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా 5051 మంది పరీక్షకు హాజరు కాగా 137 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన తెలిపారు. జిల్లాలో 97.35 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడుతున్న ఒక విద్యార్థిని డిబార్ చేశామని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు.

## చివరి ఆయకట్టు వరకు ఎస్సారెస్పీ నీరు.

**సూర్య ఓదెల**

ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లోని చివరి ఆయకట్టు వరకు ఎస్సారెస్పీ నీరు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి ,డి 86 డి 83 కెనాల్ ద్వారా రైతులకు సాగునీరు అందేలా ఆదేశించారని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో వెదురు గట్టు టన్నెల్ ద్వారా నీరు విడుదల చేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. చివరి చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించి పంటలను కాపాడాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే చొరవ చూపారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, శ్రీనివాస్ , కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ కేంద్రం పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**-డైరెక్టర్(ఇ &ఎం) డి.సత్యనారాయణ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్‌లోని ఓసీపీ-1 ఉపరితల గని దంపు పై నూతనంగా ఏర్పాటు చేస్తున్న 22 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డైరెక్టర్(ఇ&ఎం)డి.సత్యనారాయణరావు అన్నారు. గురువా రం ఆయన ఓసీపీ-1 ఉపరితల గని దంపు పై ఏర్పాటు చేస్తున్న సౌర విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించారు. అనంతరం జిఎం కార్యాలయం నందు అర్జీ-3 జీఎం సుధాకర రావు, సోలార్ జిఎం జానకిరామ్ లతో పాటు సంబంధిత అధికారులతో, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న 22 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రం పనులు మే 15 తారీకు వరకు పూర్తి అయ్యే విధంగా తగిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధాకృష్ణ, వర్క్ షాప్ డీజీఎం ఎర్రన్న, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్ హరిజన్ లతోపాటు సోలార్ కాంట్రాక్టు ఉద్యోగులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐసీఆర్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ :**

రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం (కె వి కే)లో శుక్రవారం ఐసీఆర్ డైరెక్టర్ షేక్ మీర్, వైస్ ఛాన్సలర్ డా. భోగ.నీరజ, డైరెక్టర్ లు డా.అడపా. కిరణ్, డా. విజయ లు పర్యటిస్తున్నట్లు కేవీకే కో-ఆర్డినేటర్ డా:అమనగంటి. శ్రీనివాస్ తెలిపారు. ఓసీపీ-2 లో పర్యటిస్తారని ఆయన తెలిపారు. రత్నాపూర్ రైతు వేదిక వద్ద సింగరేణి సహకారంతో 500 మామిడి, నిమ్మ మొక్కల పంపిణీ జరుగుతుందని ఆయన తెలిపారు.

## జీవశాస్త్ర ఉపాధ్యాయులకు సైన్స్ కిట్స్ పంపిణీ.

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) ఆవరణలో గురువారం సైన్స్ అకాడమీ హైదరాబాద్, టెక్ మహీంద్రా సహకారంతో ఐదు రోజులపాటు శిక్షణ పొందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులకు సైన్స్ కిట్స్ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిఈఓ మాట్లాడుతూ సైన్స్ కిట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పిఎం షేక్ మాట్లాడుతూ ఉత్సాహంతో పాఠశాల బోధన అభ్యసన కార్యక్రమాలు జరుగాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైన్స్ అకాడమీ ప్రతినిధి డాక్టర్ రేవతి, అమీర్ అలీ, టి.బి.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.అంజన్ కుమార్, ఎం. నరేష్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే. సురేంద్ర ప్రసాద్, ఎంటిఎస్ఈ సభ్యులు ఎస్. కృష్ణమోహన మూర్తి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## అక్షరాస్యతతోనే పేదరిక నిర్మూలన

**- తహసిల్దార్ ఎండి జాహెద్ పాషా.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సంపూర్ణ అక్షరాస్యతతోనే గ్రామాల్లో పేదరిక నిర్మూలన జరుగుతుందిని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ ఎండి జాహెద్ పాషా అన్నారు. గురువారం కాల్వరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జాహెద్ పాషా పాల్గొని ఎస్సీ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలన్నారు. రెండు గ్లాసుల ధోరణిని విడనాడాలని, ఆలయాల్లో ప్రవేశాన్ని అడ్డుకోకూడదని, కుల మతాల తారతమ్యం చూపరాదని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలకోటి రామ్మోహన చారి, ఎస్సై బి ఓంకార్ యాదవ్, ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, మెడికల్ ఆఫీసర్ భావన, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి డాక్టర్ సునీత, ఆర్ ఐ ఉదయశ్రీ, పౌర హక్కుల దినోత్సవ ప్రత్యేక అధికారి రాజశేఖర్, అంబేద్కర్ సంఘం నాయకులు ఉమామహేశ్వర్,పాల రాజేశం, కార్యాలయ సిబ్బంది విష్ణు, స్వామి, స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు గృహజ్యోతి పథకం వర్తింపజేయాలి

**సూర్య పెద్దపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేసి ఉచిత విద్యుత్తు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముస్కుల సునీల్ రెడ్డి, దుగ్యాల శ్రీనివాస రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యుత్ బకాయిలను రద్దు చేయాలని గురువారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

## 'ఖని' వన్ టౌన్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన ఇంద్రసేనారెడ్డి

**-నేర రహిత పట్టణంగా గోదావరిఖనిని తీర్చిదిద్దుతా**

**-సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి**

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఏ.ఇంద్రసేనా రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గోదావరిఖని పట్టణంలో ఎవరైనా.. ఏంతటి వారైనా... అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాలను అమ్మినా, సరఫరా చేసినా నేరమని, అట్టి వారిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకొని అవసరమైతే పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని, చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నేరాల నియంత్రణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని, ప్రతి ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాలు, ఇతరాత్ర నేరాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. నేర రహిత ప్రాంతంగా గోదావరిఖని పట్టణాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాను విధులు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు ప్రజలు సహకరించాలని సీఐ ఇంద్రసేనారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గతి తప్పుతున్న ప్రభుత్వాసుపత్రి.. గాడిన పడేనా..?

**సూర్య,రాయికల్**

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్యులను ఎప్పటికప్పుడు అప్రమత్తత చేస్తుంటే, ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ఓ పక్క సీజనల్ వ్యాధులు చాప కింద నీరులా వ్యాపిస్తుంటే, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మాత్రం సమయపాలన పాటించకుండా, ఆస్పత్రికి ఇష్టారాజ్యంగా వస్తు నామమాత్రపు విధులు నిర్వహిస్తూ,వెళ్ళిపోతున్నారు.జిల్లా ఉన్నత అధికారుల పర్యవేక్షణ కరువవ్వడం, పాలకులు సైతం పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల,సిబ్బంది పనితీరు గతి తప్పి, ప్రజలకు ప్రాణ సంకటంగా మారుతున్నాయి. దీనికి తార్కాణమే రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల, సిబ్బంది పనితీరు.**





**పేరుకు పెద్ద ఆస్పత్రి.. సేవలు మాత్రం శూన్యం..**

రాయికల్ మున్సిపల్ పట్టణముగా మారడంతోపాటు,మండలంలో 32 గ్రామపంచాయతీలు ఉండగా దాదాపు 65 వేల పైచీలకు పైగా జనాభా ఉన్నారు.వీరందరికీ ప్రధాన ఆసుపత్రి రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి.ఇట్టి ప్రభుత్వాసుపత్రి గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉండేది,కానీ రాయికల్ మున్సిపల్ పట్టణముగా మారడంతో ఇట్టి ఆసుపత్రి అప్ గ్రేడ్ పొంది సమీకృత ఆరోగ్య కేంద్రంగా మారింది. దీంతో ప్రభుత్వం సైతం ఆస్పత్రిలో వైద్యులతో పాటు,సిబ్బందినీ కూడా నియమించింది.కానీ విధులు నిర్వర్తించాల్సిన వైద్య సిబ్బంది మాత్రం నిబంధనలకు తిలోదకాలిస్తు,ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ ప్రభుత్వానికి అప్రతిష్ట తెస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏడుగురు వైద్యులు ఉండగా,ఒక్కొక్కరు ఒక్కో రోజు చొప్పున విధులకు గైర్హాజరవుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు సమాచారం.పట్టణ ప్రజల ఫిర్యాదు మేరకు ప్రభుత్వ ఆసుపత్రినీ గురువారం ఉదయం సందర్శించగా కేవలం ముగ్గురు వైద్యులు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. ఒకరు నైట్ డ్యూటీ చేసే వైద్యురాలు కాగా,మరో ఇద్దరు వైద్యులు సైతం సమయపాలన పాటించకుండా విధులకు హాజరయ్యారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైద్యులు ఉదయం తొమ్మిది గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా,కేవలం నైట్ డ్యూటీలో ఉన్న పలమనాలజిస్ట్ వైద్యురాలు వాణి మాత్రమే విధుల్లో ఉన్నారు.మిగతా ఒక వైద్యుడు తొమ్మిదిన్నరకు,మరో వైద్యురాలు 10:30 కు విధులకు హాజరయ్యారు.మిగతా వైద్యులు ఎవరు కూడా విధులకు రాలేరు.దీంతో ఆస్పత్రికి వివిధ కారణాలతో వచ్చిన ప్రజలు, సరైన వైద్యులు ఎవరు రాకపోవడంతో, ఉన్న వైద్యులతోనే నామమాత్రపు పరీక్షలు చేయించుకొని మరలిపోయారు.

**సూపరిండెంట్ కుర్చీ ఖాళీ.. సిబ్బందిపై పర్యవేక్షణ కరువు.**

ప్రభుత్వ ఆసుపత్రి అప్ గ్రేడ్ కావడంతో ప్రభుత్వం ఏడుగురు వైద్యుల తో పాటు ఆసుపత్రి పర్యవేక్షణకు సూపరిండెంట్ పోస్ట్ సైతం మంజూరి చేసినప్పటికీ,యిట్టి విధులు నిర్వర్తిస్తున్న సంబంధిత అధికారి సైతం విధులకు గైర్హాజరవడం గమనార్హం. పిల్లల వైద్యులు,గైనకాలజిస్ట్ ఇతర సంబంధిత వైద్య సిబ్బంది ఎవరు రాకపోవడంతో ఆసుపత్రి మొత్తం బోసిపోయి ఉంది.వైద్యుల సమయపాలన లేకపోవడం సిబ్బంది సైతం వేలపాల లేకుండా విధులు నిర్వర్తించడంతో ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై ఉన్న నమ్మకం సన్నగిల్లడంతో ప్రభుత్వాసుపత్రిలో రోజురోజుకు వైద్య సేవలు ఆగమ్య గోచరంగా మారాయి.పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత వైద్యాన్ని అందివ్వాలని సదుద్దేశంతో ప్రభుత్వం వైద్యులను నియమిస్తే, సమయపాలన పాటించకుండా,నిబంధనలకు నీళ్లు వదలుతూ విధులు నిర్వర్తిస్తున్న సంబంధిత వైద్యులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కొట్టచ్చినట్లు కనిపిస్తున్నది.మహిళలకు ప్రసూతి సేవలు,పిల్లలకు వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇట్టి విషయమై సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్ రవిని వివరణ కోరగా తాను ఆఫీస్ పని నిమిత్తం ఆస్పత్రికి రాలేదని,ఇతర వైద్యులు ఎందుకు రాలేదు అనడానికి సరైన సమాధానం చెప్పలేక పోయారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ స్పందించి గతి తప్పిన ఆసుపత్రి గాడిన పడేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని,విధులు సక్రమంగా నిర్వహించని అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని మండల ప్రజలు కోరుతున్నారు.

## క్షుద్ర పూజల కలకలం

**సూర్య, సెంటినరీ కాలనీ**



**రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో క్షుద్రపూజలు కలకలం వ్యవహారం రేపాయి. గ్రామంలోని కంసాలి వృత్తి పని చేసే బోగోజు సుగుణాకర్ ఇంటి ముందు చేసిన క్షుద్రపూజల ఘటనతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఘటనపై రామగిరి ఎస్.ఐ సందీప్ విచారణ చేపట్టారు.**

## ప్రభుత్వ పాఠశాలలకు గృహజ్యోతి పథకం వర్తింపజేయాలి

**సూర్య పెద్దపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేసి ఉచిత విద్యుత్తు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముస్కుల సునీల్ రెడ్డి, దుగ్యాల శ్రీనివాస రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యుత్ బకాయిలను రద్దు చేయాలని గురువారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

# గ్రామాలలో ఎన్ఎస్ఎస్ శిబిరాలు ఏర్పాటు ద్వారా సామాజిక సేవ

**-ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాలలో ఎన్ఎస్ఎస్ శిబిరాలు ఏర్పాటు ద్వారా సామాజిక సేవ పెరుగుతుందని రామగిరి ఎంపీపీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. రామగిరి మండలంలోని పన్నూరు గ్రామం ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల వారు వారం రోజుల ఎన్.ఎస్.ఎస్. శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా ఆఖరి రోజున పిల్లలలో మానసిక ఉల్లాసం పెంచడానికి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకి వివిధ ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.తదుపరి ముగింపు కార్యక్రమం జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్, మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాలంటీర్స్ తాము నిర్వహించిన ప్రత్యేక శిబిరం యొక్క అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక ఎన్.ఎస్.ఎస్ శిబిరం నిర్వహించిన వాలంటీర్స్ ను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలి అని కోరారు. ఇక మీద జరిగే మరెన్నో కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. తదుపరి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలిచిన పిల్లలకు బహుమతులు అందించడం జరిగింది. ఉద్యాన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి.నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక ఎన్.ఎస్.ఎస్ శిబిరం నిర్వహించి గణనీయంగా జరగడానికి పూర్తి సహకారం అందించిన ఎంపీపీ అరెల్లి దేవక్కకి ,ఎంపీటీసీలకు,మాజీ సర్పంచ్ కి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆకాష్ కి మరియు గ్రామ పంచాయతీ సిబ్బందికి, వాలంటీర్స్ కి, బోధన సిబ్బందికి, బోధనేతర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో విద్యార్థినీ విద్యార్థులు,బోధన సిబ్బంది రాజేష్, మనీషా మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వైఫల్యంతోనే రెబెల్ అభ్యర్థికి చైర్ పర్సన్ పదవి

**- బలహీన వర్గాల హక్కుల రక్షణే కాంగ్రెస్ ధ్యేయం.. - పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి..**

**సూర్య జగిత్యాల**



ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వైఫల్యం తోనే బి ఆర్ ఎస్ రెబెల్ అభ్యర్థి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల లోని ఇందిరా భవన్ లో గురువారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అధిక్యత ఉండి కూడా, మీ నియంతృత్వ వైఖరితో, మీ పార్టీ సభ్యులను సమన్వయ పరచలేక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వైఫల్యం చెంది, వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్పై విరుచుకుపడడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ విప్ ఎందుకు జారీ చేయలేదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అనడాన్ని తప్పుపట్టారు. సమయానుకూలంగా వ్యవహరించాలని, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కు సూచించామన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ దూరం ఉండి ఉంటే కాంగ్రెస్ బిఆర్ ఎస్ ఒకటే అని ప్రచారం చేస్తారా చేయరా .. మీరు ప్రజలకు ఎం సందేశాన్ని ఇవ్వాలని అనుకుంటున్నారనీ నిలదీశారు.టిఆర్ఎస్ మునిగే పడవని, బిజెపి బీ ఆర్ ఎస్ ను దూరంగా పెట్టెందుకు ప్రయత్నం చేస్తుందన్నారు.జగిత్యాల రూరల్ మండలం ఎంపీపీ మూడేళ్ల క్రితం ఖాళీ అయిందని జగిత్యాల మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి ఖాళీ అయి ఏడాదిన్నర గడిచిందన్నారు.బలహీన వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ల కాపాడేందుకు కనీసం ప్రయత్నం చేయకుండా మూడేళ్లు నిర్లక్ష్యం వహించారన్నారు.ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాటుచేసిన స్వాగత కార్యక్రమంలో మీ పార్టీ నాయకుడు బండారి నరేందర్ మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే.ఎమ్మెల్యేగా మీ పార్టీ సభ్యులను అందరినీ సమన్వయపరిచి బండారి రజనీని చైర్ పర్సన్ గా ఎన్నుకుంటే అందరూ హర్షించేవారన్నారు.మంత్రులు కేటీఆర్ ఎర్రబెల్లి దయాకర్ రావు మీకు అత్యంత సన్నిధిలోని కనీసం పంచా యత్ రాజ్ చట్టంలో మార్పులు చేసేందుకు ఎందుకు ప్రయత్నం చేయలేదని ఎమ్మెల్యే సంజయ్ నీ నిలదీశారు.ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూలగొట్టారని ఎమ్మెల్యే వ్యాఖ్యల పై తీవ్రంగా స్పందించారు.తాను ఎన్టీఆర్ ను విభేదించి మంత్రి పదవికి రాజీనామా చేసి బయటకు వచ్చానని, మీ నాయకుడు కేసీఆర్ మాత్రం మంత్రి పదవి కోసమే పార్టీ నుంచి బయటికి వచ్చాడని ధ్వజమెత్తారు.బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం జగిత్యాల రూరల్ ఎంపీపీ స్థానం, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవి భర్తీ చేసేందుకు అడ్డంకిగా ఉన్న అంశాలను సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లాలని, సీఎం తక్షణమే స్పందించి మార్పులు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసి, మార్పులు చేశారన్నారు. సర్పంచ్ ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2018లో టిఆర్ఎస్ పాలలో సైతం ఆరు నెలలు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించలేదని గుర్తు చేశారు..సర్పంచ్ ఎన్నికలు మే జూన్ నెలలో కాంగ్రెస్ నిర్వహిస్తుందని ఎమ్మెల్సీ అన్నారు. టిఆర్ఎస్ కౌన్సిలర్లు విప్ ను ధిక్కరించారని చైర్పర్సన్ ఎన్నికలదని రద్దు చేయాలంటూ కలెక్టర్ ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరడం వింతగా ఉందన్నారు. విప్ నియామక ప్రక్రియ జరిగిందా లేదా అని తెలియకుండా మాట్లాడడం ఏమిటన్నారు కేటీఆర్ మేడిగడ్డ సందర్శనకు వెళ్లడం విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్సీ సమాధానం ఇస్తు, కేటీఆర్ మూడు నెలల క్రితం మేడిగడ్డ వెళ్లాల్సిందని ఇప్పటికైనా కేటీఆర్ మేడిగడ్డ సందర్శన స్వాగతిస్తున్నా మన్నారు..టిఆర్ఎస్ పాలనలో మేడిగడ్డ కుంగిందని కనీసం మేడిగడ్డను సందర్శించే బాధ్యత కూడా మరిచారన్నారు. మేడిగడ్డ సాంకేతిక పరిజ్ఞానం లోపం, నిర్మాణాలోపం నిర్మాణా లోపంతో కృంగిపోయిందని టిఆర్ఎస్ నాయకులకు కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ మేడిగడ్డ నిర్మాణంపై లేకుండా పోయిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైనింగ్ రూపొందించిన ఇంజనీర్ ను ఉరితీయాలని జీవన్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, నాయకులు బండ శంకర్, గిరి నాగభూషణం, సిరాజుద్దీన్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి కల్పిస్తాం

## -చేనేత జౌళి శాఖ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటామని చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చినట్లు సిఐటియు నాయకులు తెలిపారు. గురువారం తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్, ఆసాముల సమన్వయ కమిటీ ప్రతినిధులు సిఐటియు ఆధ్వర్యంలో మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు నేతృత్వంలో మంత్రి తుమ్మలను కలిసి వినతి పత్రం సమర్పించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముషం రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ తదితరుల బృందం సిరిసిల్లలో పవర్లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం కార్మికుల ఉపాధి,సంక్షేమం తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు. ప్రభుత్వ ,ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాలను ఉత్పత్తి చేయించడానికి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం ఆర్డర్స్ ఇవ్వకపోవడంతో పవర్లూమ్ పరిశ్రమను యాజమాన్యం మూసివేసిందని, దీనితో కార్మికులకు చేయడానికి పని లేక ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారమై అనేక అవస్థలు పడుతున్నారని మంత్రికి వివరించారు .గత బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేయించి వాటికి సంబంధించిన బకాయిలను చెల్లించకపోవడంతో పవర్లూమ్ యజమానులు ఉత్పత్తిని నిలిపివేశారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బకాయిలను చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మరింత సంక్షోభంలోకి నెట్టబడిందని వివరించారు.ఈ సంక్షోభం ఇదే విధంగా కొనసాగితే సిరిసిల్ల నేతన్నలకు పెను ప్రమాదం పొంచి ఉందని,ఈ పరిస్థితి నుండి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను, కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. పవర్లూమ్ కార్మికులకు చెల్లించాల్సిన యారన్ సబ్సిడీ నిధులు, బతుకమ్మ చీరల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాల ఉత్పత్తిని సిరిసిల్ల పవర్ లూమ్ లపై తయారు చేయించేందుకు ప్రత్యేక జీవో ఇచ్చి కార్మికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ బకాయిల చెల్లింపు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెల్లి చెల్లింపు వేగవంతం చేసే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన బృందంలో సిరిసిల్ల రవీందర్, అశోక్, పోరండ్ల రమేష్,మండల రాజు, సిరిమల్లె సత్యం, తదితరులు ఉన్నారు




# ప్రజా ఆరోగ్యం పై రాష్ట్ర సర్కారు ప్రత్యేక దృష్టి

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



ప్రజా ఆరోగ్యం పై రాష్ట్ర సర్కారు ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల ఆస్పత్రిలో మోకాలి శాస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యులను అభినందిస్తూ, బాధితులను వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట అన్నారు. వేములవాడ ఆసుపత్రిలో మోకాలి కీలు మార్పిడి శాస్త్ర చికిత్స నిర్వహించడం మన ఆస్పత్రికి ఎంతో గర్వకారణం అన్నారు. ఆస్పత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమిస్తామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు అవసరమయ్యే అన్ని సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆస్పత్రికి వచ్చే వారిని ప్రేమగా పలకరిస్తూ వారికి మనోధైర్యం కల్పించాలని తెలిపారు. ఆసుపత్రిని 100 పడకల నుండి సామర్థ్యం పెంపు దిశగా ఆలోచన చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రులు ఎల్లవేళలా కృషి చేస్తానయని,పేద ప్రజలు అప్పుచేసి వైద్య చికిత్సకు వెళ్లకుండా వారికి మరోసారి కల్పిస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంచడం జరిగిందని గుర్తు చేశారు.

# పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత కోసం రైమ్స్, పద్యాల పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



చిన్న వయసులోనే పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పద్యాల రూపకంగా, రైమ్స్ రూపకంగా ముద్దు ముద్దుగా చెబుతున్న నారాయణ స్కూల్ పిల్లల పట్ల పోషకులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.సిరిసిల్ల బ్రాంచ్ విద్యానగర్ నారాయణ హై స్కూల్లో ఏజీఎం చైతన్యరావు ఆదేశాలతో ఆర్ఐ.సత్యం రావు, ప్రిన్సిపల్ జీమెల్ ఆధ్వర్యంలో జరిగిన రైమ్స్, పద్యాల పోటీలలో పిల్లల టాలెంట్ ని బయటకు తీసుకురావడానికి ఈ ప్రోగ్రాంను నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపల్ జీమెల్ అన్నారు.పిల్లలు బోధనా పరికరాలను ఉపయోగించి చిట్టి చిట్టి మాటలతో పద్యాలను చెప్పారు.పిల్లలు వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించారు.తెలుగు, ఇంగ్లీషులో రైమ్స్,పద్యాలు ఒకరితో ఒకరు పోటీ పడుతూ పిల్లలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా పోషకులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో కేజీ నుండి టెన్త్ క్లాస్ వరకు చదువుతున్న విద్యార్థుల లో చదువుతోపాటు అనేక అంశాలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలుగుతీస్తున్న తీరు అభినంద నీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో రాజేశం,డీన్ మహేష్,విపి.సుమన,కిడ్స్ వీపి. రజిత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండలంలో అక్రమ ఇసుక రవాణా

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అక్రమ ఇసుకరవాణా జోరుగా సాగుతోంది.కాల్వశ్రీరాంపూర్ పాండవులు గుట్ట సమీపంలో డంపింగ్ యార్డు వద్ద, పెద్దరాతపల్లి లో ఓ గుట్ట సమీపంలో మానేరు వాగు నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుక డంప్ చేసి, అర్ధరాత్రి వేలల్లో లారీల్లో ఇసుకను గుట్టు చప్పుడుకాకుండా హైదరాబాద్, వరంగల్ ,కరీంనగర్ కు తరలిస్తున్నారు. సంభందిత మైనింగ్, రేవెన్యూ అధికారులకు అక్రమ ఇసుక రవాణా గురించి సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని, మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇసుక అక్రమ రవాణా గత నెల రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి వేళలో రోజుకు రెండు ఇసుక లారీలను తరలిస్తున్నట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు. ఈ విషయమై జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకొని, ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# విశ్వకర్మ యువజన పథకంపై అవగాహన సదస్సు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం పై సిరిసిల్లలోని లహరి లహరి గ్రాండ్ కన్వెన్షన్ సెంటర్లో ఈనెల 2వ తేదీన ఉదయం 11 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ వి.దశరథం అన్నారు.ఈ పథకానికి ప్రభుత్వం గుర్తించిన 18 కులాలకు చెందినవారు అర్హులని అన్నారు.ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలనే వారు హాజరుకావాలని తెలిపారు.

# విద్యార్థుల కొరకు ప్రత్యేక బస్సులు నడుపాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అధ్వర్యంలో ఇంటర్ విద్యార్థుల కొరకు ప్రత్యేక బస్సులు నడపాలని సిరిసిల్ల ఆర్టీసి డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు ఎగ్జామ్స్ వున్నందున వారి కోసం ప్రత్యేక బస్సులు నడుపాలని,విద్యార్థులకు ఉదయం పూట, ఎగ్జామ్ పూర్తయ్యాక తమ ఇళ్లకు వెళ్లే సమయానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయలని కోరారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామాల్లో విద్యార్థులు కనపడితే బస్సును అపే విధంగా బస్సు డ్రైవర్,కండక్టర్లను ఆపే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిపో మేనేజర్ ను కోరడం జరిగింది. డిపో మేనేజర్ స్పందించి టైంకు బస్సులను నడిపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నవీన్,రుద్రవెని సుదీప్,పోతర్ల వంశీ,పొతర్ల గణేష్, కరుణాకర్, సందీప్ ,నవీన్, జగన్,నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్ర గోడప్రతుల ఆవిష్కరణ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో గురువారం చట్ట సభల్లో బీసీల వాట సాధన కోసం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టబోయే మహా పాదయాత్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో కులగణన బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించినందుకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం తరఫున ప్రభుత్వ విప్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. బీసీల అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు.తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వారు పండుగ సాయన్న ముదిరాజ్ స్వగ్రామం మీర్గావ్ పల్లె నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కోట కిలాసాపూర్ వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర వైభవంగా నిర్వహిస్తాం

## -ఆలయ ఈవో డి కృష్ణ ప్రసాద్

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో డి.కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన చేసి మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. మార్చి 8 వ రోజున మహాశివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారి సౌకర్యార్థము మంచినీటి వ్యవస్థ, క్యూ లైన్లు, ప్రసాదాల వితరణ, పారిశుద్ధ్యం పార్కింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జాతర సమీపిస్తున్నందున ఏర్పాట్లన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు వీరి వెంట ఆలయ ఈఈ రాజేష్ డిఈ రఘునందన్ తదితరులు ఉన్నారు.

# రాజన్న సేవలో అటవీ శాఖ అధికారి

**సూర్య వేములవాడ**



రాజన్న జిల్లా చీఫ్ కన్జర్వేరేటర్ ఆఫ్ ఫారెస్ట్ బి.సైదులు గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భాలయంలో స్వామి వారి దర్శనము అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. వీరి వెంట రేంజర్ ఆఫీసర్ సిరిసిల్ల శ్రీనివాసరావు, వేములవాడ రేంజ్ ఆఫీసర్ ఎండి ఖలీల్ ఉద్దీన్ ఉన్నారు.

# అమెరికాలో స్థిరపడ్డ కరీంనగర్ జిల్లా వాసికి భారత సమ్మాన్ నిధి అవార్డు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అమెరికాలో స్థిరపడ్డ కరీంనగర్ జిల్లా వాసి అయిన చింతం నరెందర్ భారత సమ్మాన్ నిధి అవార్డును అందుకున్నారు. ఇటీవల దేశరాజదాని న్యూఢిల్లీ విధాణ సభ స్పీకర్ చేతులమీదుగా అత్యంత అరుదయిన భారత సమ్మాన్ నిధి అనే అవార్డును టాప్ టెన్ రేసర్చర్గా ఎక్కువ రీసర్చ్ అండ్ ఇన్నోవేటివ్ పేటెంట్స్ కలిగిన వ్యక్తిగా విధాణ సభ స్పీకర్ రాం నివాస్ గోయల్ చేతుల మీద అందజేయబడింది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మక్తపల్లి అనే మారుమూల గ్రామంలో మద్యతరగతి వ్యవసాయ కుటుంబంలో చింతం రాములు కనకలక్ష్మి దంపతులకు జన్మించాడు. బాల్యం అంతా విద్యాభ్యాసం శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఎల్ఎండి కాలనీలో చేసి మధ్యమ స్తాయి ఇంటర్ నుండి డిగ్రీ వరకు కరీంనగర్ లో పూర్తి చేసి, హైదరబాద్లో ఏం బీ ఏ డిగ్రీ 2007 సంవత్సరంలో పొందాడు. తర్వాత కొన్ని రోజులు బెంగళూరులో ఒ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యగం సంపాదించి అతికొద్దికాలంలోనే అమెరికా, ఇటాలీ, జెర్మనీ, లండన్, స్కాట్లాండ్, డెన్మార్క్, ఫ్రాన్స్ లాంటి అనేక దేశాలు వృత్తి రిత్యా పర్యటించి అతికొద్ది సమయంలోనే ఎక్కువ దేశాలు తిరిగిన సాఫ్ట్వేర్ ఆర్కిటెక్ట్ గా పేరుసంపాదించి 2015 లో అమెరికాలో స్తిర నివాసం ఏర్పరుచుకున్నారు. అమెరికా వెల్లిన తర్వాత విషేషమయిన రీసెర్చ్ చేసి సుమారు 55 ఇన్నోవేటివ్ పేటెంట్లను పబ్లిష్ చేసారు. దానితో పాటు అనేక ప్రపంచస్థాయి కాంఫరెన్సులకు కీ నోట్ స్పీకర్ గా వ్యవహరిస్తూ పదకొండు ప్రపంచ స్థాయి జర్నల్ సంస్థలకు చీఫ్ ఎడిటర్ గా పని చేస్తూ, సుమారు 160 ప్రపంచస్తాయి జర్నల్స్ ప్రచురించి అనేక విద్యాసంస్తలకు టెక్నికల్ కమిటీ మెంబర్ పనిచేస్తున్నారు. ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకమయిన మొత్తం భూమిమీద ఉన్న విధ్యాసంస్థలలోనే ఉన్నతమయినదిగా పేరొంది అత్యంత క్లిష్టమయిన అడ్మిషణ్ గా భావించే %వీ×% కేంబ్రిడ్జ్ నుండి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ గా పట్టాపొందారు. అత్యంత తక్కువ సమయంలో కెరీర్లో ఉన్నత స్థాయికి ఎదిగి ప్రముఖ ఎలక్ట్రానిక్ ఇన్నోవేషణ్ అండ్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీలో సీనియర్ ఎంటర్ప్రైస్ ఆర్కిటెక్ట్ స్థానాన్ని సంపాదించి అనేక ఇన్నోవేటివ్ జర్నల్స్ మార్కెట్లో విడుదల చేసి, అత్యంత ప్రతిష్టాత్మకమయిన ఫోర్బ్స్ జర్నలో అఫియల్ ఎక్స్క్యూటివ్ గా స్థాణం సంపాదింగలిగాడు.



నరేందర్ రీసర్చ్ లో కొన్ని ముఖ్యమయినవి ఆర్టిఫిషియల్ ఇటలీజెన్స్ ఆధారిత కళ్ళజోడును స్రుష్టించి దానిలో పర్సనల్ వర్చువల్ అసిస్టెంట్ ని జోడించి వ్యక్తి యొక్క రోజువారి కార్యక్రమాలు మొత్తం ఆ వర్చువల్ అసిస్టెంట్ గైడ్ చెయ్యటం, ఎదుటి వాల్లు మాట్లాడినప్పుడు వాల్లు ఎంతవరకు నిజం మాట్లాడుతున్నారు అని చెప్పడం క్యరెక్టర్ అనాలిసిస్ చెయ్యడం, చెవిలో తనకు కావలిసిన వార్తలు చదవడం, కల్లజోడునుండి ప్రొజెటర్ ద్వారా ఎమైల్స్ చూపెట్టడం, రిపోర్ట్స్ చూపెట్టడం నావిగేషణ్ చూపెట్టడం, చుట్టు పక్కల ఎలాంటి షాప్స్ ఉన్నయ్ తనకేం ఏం అవసరం లాస్ట్ ఇయర్ ఎన్ని సార్లు ఆ షాప్ లో ఏం కొన్నరులాటి వివరాలతో పాటు, ట్రాఫిక్ అప్డేట్స్, ఇంట్లో సామాన్లు ఏం నిండుకున్నయ్ తను ఏం కొనాలో రిమైండ్ చెయ్యడం, తినే వస్తువులల్లో క్యాలరీలు ఎంత వున్నాయో క్యాలరీస్ క్యాల్కులేట్ చెసి చెప్పడం, బీపీ షుగర్ లాంటివి మానిటర్ చేసి అలర్ట్ చెయ్యడం, హెల్త్ ప్రొఫైల్, ఎమర్జెన్సి కాల్స్, ఆటోమెటిక్ ఆంబులెన్స్ కాల్స్ చెయ్యడం, అత్యవసర పరిస్థిని వీడియో తీసి పోలీసులకు అందినచడం, ఎవరయి కొత్త వ్యక్తి కలినప్పుడు అతని సోషల్ ప్రొఫైల్ని అనలైస్ చేసి అతని వ్యక్తిత్వాన్ని అంచానా వేయడం, క్రెడిట్ కార్డ్ బిల్స్ పే చెయ్యడం, ఫినన్షియల్ అడ్వైస్ ఇవ్వడం ఎమైల్స్ కంపోస్ చెయ్యడంలాంటి, ప్రసెంటేషణ్ AI ద్వార ప్రిపేర్ చెయ్యడం లాంటి ఇన్నోవేటివ్ ఆవిష్కరణలు MahaaAi మహా ఏ ఐ అనే కంపెనీ స్తాపించి అనేక పరిశోద ౼ణలతో సుమారు ఆరుసంవస్తరాల కటోర దీక్షతొ ప్రోటొటైప్ చేసి లండన్ ఆస్ట్రేలియాతో పాటు ఇడియాలో పేటెంట్స్ పబ్లిష్ చేసాడు అలాగే సోలార్ ఎనర్జి తో నడిచే వెహ్కిల్స్, పొల్యూషణ్ ఫ్రీ AC బైకులు, క్లౌడ్ కంప్యూటింగ్, IOT ఆర్కిటెక్చర్లలో అనేక సప్లయ్ చేయిన్, యార్డ్ మెనెజ్మెంటు, ఆటోమా టిక్ డ్రోన్ రోబో జీపి ఎస్ ద్వారా ఆకిడెంట్ ప్రదేశానికి వెల్లి ప్రథమ చికిత్స రక్తం ఆగడానికి ఆక్సిజన్ మాస్క్ ఇచ్చే డ్రోన్ ఆవిష్కరణలు, ఎనిమిది విప్లవాత్మకయిన న్యూఅరల్ నెట్వర్క్, ఆర్టిఫియల్ ఇంటలెజెన్స్, రీసర్చ్ అండ్ ఇన్నొవేషణ్ పుస్తకాలు ప్రచురించి విషేష ఆదరణ పొంది, ఎనలేని ప్రతిభతో Street lights ద్వార ఎనర్జి సేవ్ చేయడానికి IOT ఆధారిత ఆబ్జెక్ట్ బేస్డ్ డిటెక్షణ్ ద్వార కేవలం మనుషులు లేదా జంతువులు ఉన్నప్పుడు మాత్ర మే వెలిగేలా మిగతా టైం లో ఆఫ అయ్యే విధంగా ఉంటూ పక్క స్ట్రీట్ లైట్ వెలగకపొతే ఆటోమెటిక్ గా ఇంకో లైట్ టికెట్ క్రియేట్ చేసి ఈ కామర్స్ ద్వార ఆటోమెటిక్ గా ఆర్డర్ చేసి సంబదిత అధికారికి నోటిఫై చెయ్యడం లాంటి అనేక విప్లవాత్మక పేటేంట్స్ సంపాదించడంతో పాటు, ఫారెస్ట్ లో మిషిణ్ లర్నింగ్ ఆధారిత సీడ్ బాల్స్ డ్రోన్స్ ద్వారా వెయ్యడం, జీవరాషుల సంఖ్యను బట్టి అడవులల్లో పండ్లమొక్కలు వాటికి కావలిసిన ఆహారానికి సంబదించిన %ూా×% బేస్డ్ అనాలిస్స్ చేసి అక్కడ సీడ్ బాల్స్ వెయ్యడం ఎక్కడెక్కడ విస్త్రుత చెట్లు ఉన్నాయో చూసి అక్కడ పెరిగే చెట్లను సాయిల్ అనుకూలతలను బట్టి డ్రోన్ ద్వారా విరివిగా సీడ్ బాల్స్ వెయ్యడం లాంటి అనేక విషిష్ట సేవలకు రీసర్చ్ అండ్ ఇన్నోవేటివ్ సేవలకు గాను ప్రతిష్టాత్మకమయిన ఇంతకు ముందుపిల్లర్స్ ఆఫ ద నేషణ్, ఇండియణ్ ఎమినెంట్ అవార్డు, అబ్దుల్ కలాం పుర స్కార్ అవార్డ్, ఇండియన్ ఎమినెంట్ అవార్డ్, ఇంటర్నేషణల్ ఎక్సలెన్స్ అవార్డులాంటి పలు అవార్డు అందుకున్నారు.







# రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఫమిలైసెషన్ ఎక్సర్ సైజ్ లో భాగంగా బి-99 రెజిమెంట్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు బుధవారం నాడు కరీంనగర్ చేరుకున్నాయి. కరీంనగర్ కమిషనరేట్ లో వీరి సేవలందించనున్నారు. కరీంనగర్ కు విచ్చేసిన ఆర్.ఏ.ఎఫ్ బలగాలతో కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్సు హాల్ నందు గురువారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ పరిచయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ వారు ఇక్కడ నిర్వహించాల్సిన విధుల గురించి పలు సూచనలు చేసారు. కమీషనరేట్ వ్యాప్తంగా పలు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని ఆయా ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ లునిర్వహించేలా, పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఆయుధాల ప్రదర్శన, కళాశాలల్లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల సేవలు వినియోగించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అడిషనల్ కమాండెంట్ బిస్వ రంజన్ సాహు అడిషనల్ డీసీపీ లు సి రాజు, ఏ లక్ష్మీనారాయణ, ఏసీపీలు శ్రీనివాస్, నరేందర్, విజయకుమార్, ఇన్స్పెక్టర్ లు రవీంద్ర రోషన్ (ఆర్. ఏ. ఎఫ్) లలితగోప్ నారాయణ్ (ఆర్ . ఏ. ఎఫ్) సృజన్ రెడ్డి, సరిలాల్, వెంకటేష్, శ్రీనివాస్, శేఖర్ బాబు, శ్రీధర్ రెడ్డి, సురేష్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు అనవసర ఖర్చులకు దూరంగా ఉండండి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులు అనవసర ఖర్చుల జోలికి వెళ్ళవద్దని, చిన్నప్పటి నుంచే డబ్బులు పొదుపు చేయడం అలవాటుగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ బైపాస్ రోడ్ లోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో ఆర్బీఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఉన్న దాంట్లో తృప్తి పొందాలని, డబ్బుల విషయంలో లేనిపోని ఆశలకు పోయి సమస్యలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరికి వారే జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కష్టాన్ని నమ్ముకోవాలని, అతి త్వరగా కోటీశ్వరుడిని కావాలనే ఆశలు పెట్టుకోవద్దని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి సెల్ ఫోన్లకు వచ్చే మెసేజ్ లకు ప్రజలు స్పందించవద్దని సూచించారు. మోసపోతే ఇబ్బందులు పడతారని చెప్పారు. సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత, డబ్బుల పొదుపు పై తల్లిదండ్రులకు విద్యార్థులు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులు డబ్బుల పొదుపుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ఉపయోగపడతాయని చెప్పారు. ఆర్బీఐ మేనేజర్ సాయి తేజా రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు డబ్బుల పొదుపు, డిపాజిట్లు, ఆర్థిక అక్షరాస్యత, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రవీందర్, ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు, గిరిజన సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య, కరీంనగర్ రూరల్ తాసిల్దార్ నవీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా పక్కాగా రూపొందించాలి

## -కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఓటరు జాబితా పక్కాగా రూపొందించడమే తమ లక్ష్యమని కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీ, చనిపోయిన వారి ఓట్ల తొలగింపును కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం గంభీరావుపేటలోని 61,62,63 పోలింగ్ స్టేషన్ల (పీఎస్)పరిధిలో ఓటర్ జాబితా ఇంటి నంబర్ల వారీగా స్వయంగా తనిఖీ చేశారు. ఓటర్ల ఓటరు గుర్తింపు కార్డులను పరిశీలించి, ఆన్లైన్, వాటి వివరాలను తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు, చనిపోయిన వారి ఓట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. జాబితా నుంచి ఓటరును తొలగించే ముందు బీ.ఎల్.ఓ.లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి పరిశీలించిన పిదప మాత్రమే తొలగించాలని, ఓటర్ల పూర్తి వివరాల పై అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులను తహసిల్దార్ లు ప్రతి రోజూ పర్యవేక్షించాలని, రోజు ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వే నిర్వహించి పోలింగ్ కేంద్రాల వారిగా ఉన్న ఇండ్ల సంఖ్య, సర్వే చేసిన ఇండ్లు, కొత్తగా నమోదు చేయాల్సిన ఓటర్లు, శాశ్వతంగా తొలగించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, ఓటరు కార్డు లో సవరణలు మొదలగు అంశాల పై నివేదికలను ఈ.ఆర్.ఒ నెట్ ద్వారా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ద్వారా సేకరించిన వివరాలను బి.ఎల్.ఓ యాప్ లో నమోదు చేసేలా చూడాలని అన్నారు. ఓటరు జాబితా లో ఒక ఇంటిలో 6 కంటే అధికంగా ఓట్లు ఉంటే ప్రత్యేకంగా పరిశీలించి ధృవీకరించాలని కలెక్టర్ సూచించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ స్టేషన్ లో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ వెల్లడించారు. ఈ పర్యటన లో స్థానిక తహసీల్దార్ భూపతి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, ఎం.పి.డి. ఓ . రాజేందర్, బి.ఎల్. ఓ .లు, తదితరులు పాల్గొన్నారు.



### పాత సర్వే ప్రకారం నేషనల్ హైవే రోడ్డును నిర్మించాలని

# భూములు కోల్పోతున్న బాధితుల ఆందోళన

**- సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించిన తహసిల్దార్**

**సూర్య కోరుట్ల రూరల్**

పాత సర్వే ప్రకారం హైవే రోడ్డును నిర్మించాలని సంగేమ్ రోడ్ వ్యవసాయ భూములు కోల్పోతున్న బాధితులు గురువారం నేషనల్ హైవే బైపాస్ రోడ్డులో ఆందోళన చేపట్టారు. నిజామాబాదు నుండి జగదల్పూర్ వరకు కేంద్రం నూతనంగా నేషనల్ హైవే బైపాస్ రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించింది. కాగా నేషనల్ హైవే నిర్మించ డానికి కావలసిన భూమి కోసం అధికారులు సర్వే చేపడుతున్నారు. అందులో భాగంగా కోరుట్ల పట్టణ శివారులో భూమి కోసం గత కొన్ని రోజుల నుండి అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కోరుట్ల పట్టణ శివారులోని సంగేమ్ రోడ్ లో మళ్లీ సర్వే చేసేందుకు అధికారులు రావడంతో భూ బాధితులు కొంత ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్నా



తహసీల్దార్ కిసాన్ స్థలానికి చేరుకొని ఆందోళన విరామయింప చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో అధికారుల చేసిన సర్వేలో వేరే భూముల నుండి నేషనల్ హైవే వెళుతుందని రైతులకు నచ్చ చెప్పినట్లు అన్నారు. ప్రస్తుతం ఆ విధంగా కాకుండా తమ భూముల నుండి నేషనల్ హైవే వెళుతున్నట్లు సర్వే చేస్తున్నారని తెలుసుకున్న రైతులు భూమీ కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం సర్వేకు వచ్చిన అధికారులను తాము అడ్డుకున్నామని, విషయం తెలుసుకున్న కోరుట్ల ఆర్డిఓ రాజేశం సంఘటన స్థలానికి వచ్చి తమకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు . తమ తాతలు సంపాదించిన ఆస్తి అని , భూములు కోల్పోతే దిక్కులేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం గతంలో చేసిన సర్వే విధంగా హైవే బైపాస్ రోడ్డును నిర్మించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. తమ భూముల నుండి కాకుండా పాత సర్వే ప్రకారం నేషనల్ హైవే బైపాస్ నిర్మాణం చేయాలని, లేదంటే తమ భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళనలో భూమీ కోల్పోతున్న రైతులు పసుల కృష్ణ ప్రసాద్, గేల్లె శ్రీనివాస్, అల్లే నరేందర్, వనపర్తి అంజయ్య, పసుల రాంగోపాల్, చంటి చంద్రబాబు, పసుల హరీష్, చంటి శ్రీనివాస్, ఆ ప్రాంత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ ద్వారా ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన ఎంపిక

**సూర్య మంథని**



ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజలీ యోజన లబ్దిదారుల ఎంపిక బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖకు అప్పగించిందని మంథని సబ్ డివిజన్ తపాలాశాఖ అధికారి సయ్యద్ అజారుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కీముతో దేశవ్యా ప్తంగా ఇళ్లకు సోలార్ రూఫ్ ప్లాంట్లను 40% వరకు సబ్సిడీతో నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచితంగా సౌర విద్యు త్తును అందించడమే ఈ పథక ఉద్దేశమన్నారు. రోజురోజుకు పెరి గిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి సహజ వనరులను కాపాడడంపై దృష్టి సారించిందన్నారు. ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం దేశంలో కోటి ఇండ్ల పైకప్పులపై సోలార్ ప్లేట్లను అమర్చుతారన్నారు. దీంతో సౌర విద్యుత్తు వినియోగం మరింతగా విస్తరించి సామాన్య ప్రజలపై కరెంటు ఛార్జీల భారం తగ్గుతుందన్నారు. ఈ పథకం వల్ల ప్రభుత్వానికి ఏడాదికి రూ.75,000 కోట్ల విద్యుత్ ఖర్చు ఆదా అవుతుందని, తపాలా శాఖ సిబ్బంది సహకారంతో ఈ పథక లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమయిం దన్నారు. ప్రజలు ప్రస్తుత తమ విద్యుత్తు బిల్లు, చరవాణి నెంబర్ తదితర వివరాలను తపాలా సిబ్బందికి అందిస్తే ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తామని, మంథని పోస్ట్ ఆఫీస్ లో పూర్తి వివరాల కోసం సంప్రదించి ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు పరిశీలనకు కొడుకు కాదు అయ్యేరావాలి

**సూర్య మంథని**

కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు పరిశీలనకు కొడుకు కాదు అయ్యే రావాలని టీపీసీసీ ఎన్నికల కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు శశి భూషణ్ కాచే అన్నారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ ప్రాజెక్టు కట్టి కనీసం ఐదు సంవత్సరాలు పూర్తికాకముందే కుంగిపోవడం లో ఎవరి అవినీతి ఎంత ఉందో దీనిపై విచారణకు ఆదేశిస్తే టీఆర్ఎస్ నాయకులు ఎందుకు భయప డుతున్నారో చెప్పాలని ఆయన అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ అవకతవకల్లో ఇంజనీర్ ఇన్ చీఫ్ నుండి మొదలుకొని నాయకుల వరకు అవినీతికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. అపర భగీరథుడు అని చెప్పుకుంటున్న మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ఎందుకు వచ్చి పరిశీలించడం లేదో ప్రజలకు తెలపాలని ఆయన అన్నారు.మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతి జరగనప్పుడు నేరుగా ప్రాజెక్టు పరిశీలనకు ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టు అవినీతిని నిగ్గు తేల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ మొదలుపెట్టిందని, ప్రాజెక్ట్ అవినీతిలో ఎవరి వాటా ఎంత ఉందో విచారణలో తేటతెల్లమవుతుందని ఆయన అన్నారు. మంథని స్థానికుడు ఇంజనీర్ ఇన్ చీఫ్ ఈ అవినీతిలో కీలక పాత్ర దారుడని అతనిపై కేసు కూడా నమోదయిందని, దీనిపై పూర్తి విచారణ సాగుతుందని పేర్కొన్నారు. లక్ష కోట్లతో కట్టిన మేడిగడ్డ పరిశీలనకు కేటీఆర్ కాకుండా కేసీఆర్ రావాలంటూ, తోక కాదు తలకాయ రావాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల రూపాయలను టిఆర్ఎస్ ప్రభుత్వం లోని నాయకులు అవినీతికి పాల్పడినట్లు కండ్ల ముందే కనబడుతుందని ఆయన అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలిం చనున్న టిఆర్ఎస్ నాయకులు నిజాలను ప్రజల ముందు ఉంచాలని ఆయన పేర్కొన్నారు మంథని నియోజక వర్గానికి ఉపయోగపడని మేడిగడ్డ ప్రాజెక్టు తో కేవలం మాజీ ముఖ్యమంత్రి కుటుంబానికే లాభం జరిగిందని ఆయన తెలిపారు. మేడిగడ్డ ప్రాజెక్టుతో మంథని నియోజకవర్గంలోని అనేక గ్రామాలు ముంపుకు గురయ్యాయని వాళ్లకి నష్టపరిహారం కూడా చెల్లించని నాయకులు ఈరోజు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఎంపీపీ కొండ శంకర్, వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పోలు శివ,వర్కింక్ ప్రసిడెంట్ బూడిద శంకర్, పేరవేన లింగయ్య,జాగిరి,కాసిపేట బాపు, ప్రభాకర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతో పోటీ తత్వం పెంపొందుతుంది

**సూర్యరాయికల్**



రాయికల్ పట్టణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 2023 - 24 విద్యా సంవత్సరం యొక్క వార్షిక క్రీడా పోటీలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయికల్ తహశీల్దార్ ఖయ్యూం జాతీయ క్రీడా కారుడు గణేష్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ చేస్తూ, అతిథులకు ఆహ్వానం పలికారు.అనంతరం ఒలంపిక్ క్రీడాజ్యోతి వెలిగించి స్పోర్ట్స్ ఫ్లాగ్ ఎగురవేశారు. అనంతరం హీలియం గాలితో నింపిన త్రివర్ణ పతాకం రంగుల బెలూన్లను ఆకాశంలోకి వదిలి ఆటలను ప్రారంభించారు.ఇందులో భాగంగా జాతీయ అథ్లెటిక్స్ లో ఎంపికైన గణేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతిరావు, ప్రిన్సిపాల్ జె వేణుగోపాలరావు,విద్యార్థులు,ఉపాధ్యాయులు, మరియు పోషకులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో యంత్రాలను వినియోగించి, భద్రత తో లక్ష్యాలను అధిగమించాలి

**-డైరెక్టర్ (ఇ&ఎం) డి.సత్యనారాయణరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని డైరెక్టర్ (ఇ&ఎం) డి.సత్య నారాయ ణరావు అన్నారు. గురువా రం ఓసీపీ -1 ఉపరితల గని నందు కొమస్తు కంపెనీ కి చెందిన 6.4 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల సుమారు 4 కోట్ల 83 లక్షల విలువ చేసే నూతన వీల్ లోడర్‌ను డైరెక్టర్ (ఇ&ఎం) డి. సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజే శారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భద్రత తో కూడిన ఉత్పత్తి నీ అందరమూ కలిసికట్టుగా పనిచేసి సాధించుకోవాలని, యంత్రము లో ఏవైతే రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయో వాటిని అవసరం వచ్చినప్పుడు తూచా తప్పక ఉపయోగించి ప్రమాదాలు జరుగకుండా భద్రత తో పనిచేయాలని యంత్రంలో చిన్న మరమ్మతు పని ఉన్నా త్వరగా రిపేర్ చేయించుకోవాలని, భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసీపీ-1 ముందు ఉంటుందని, మున్ముందు కూడా ఇలాగే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్జీ-3 జీఎం ఎన్. సుధాకర రావు, సోలార్ జీఎం జానకిరామ్, ఐ.ఎన్. టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏ.ఐ.టి.యు. సి ప్రతినిధి డి.టి.రావు, ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధ కృష్ణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్ హారిజన్,బేస్ వర్క్ షాప్ ఇంఛార్జి జీ.వి. సత్య నారాయణ, కోమస్తు కంపెనీ అధికారులతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండల, పట్టణ, యువజన ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీలకు హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్లో ఎన్నికలు జరిగాయి. ఆర్యవైశ్య సంఘ హుజురాబాద్ మండల అధ్యక్షునిగా వెలగందుల విరూపాక్ష లింగం,పట్టణ అధ్యక్షునిగా సుద్దాల హరిశంకర్, యువజన సంఘం అధ్యక్షునిగా కోడిత్యాల నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు గందే శ్రీనివాస్ , క్యాస ఉపేందర్, చంద్ర శేఖర్ గుప్తా, భూపతి కుమారస్వామి, అకినపల్లి అనిల్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు పెరిగిన కరువు బత్యం వెంటనే అమలు చేయాలి

**సూర్య- కోరుట్ల**



తెలంగాణ రాష్ట్రంలో బీడీ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు నెలసరి ఉద్యోగులకు భట్టివాలా తదితర కేటగిరీలో పనిచేసే బీడీ కార్మికులకు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు అన్నారు. గురువారం ఏ ఐ టి యు సి అనుబంధ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీడీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో గురువారం పెరిగిన వీడియో పైంట్ల కాఫీలు బీడీ యజమానుల సంఘం ప్రతినిధులకు ఇవ్వడం జరిగింది. 1994లో చేస్తున్న అగ్రిమెంట్ ప్రకారం ప్రతి 1000 బీడీలకు 10 పైసల చొప్పున వీడియో లెక్క కట్టడం జరుగుతుంది 2023 జనవరి నుండి డిసెంబర్ వరకు 113 వీడియో పైట్లు పెరిగినవి అనగా ఉన్న కూలీపై 1000 బీడీలకు 11 రూపాయల 30 పైసలు పెరుగుతుంది, మొత్తం కూలి 245 రూపాయల 8 పైసలు పెరిగింది వేతన ఉద్యోగులకు బీడీ చెక్కర్స్ ప్యాకింగ్ కార్మికులకు 159 రూపాయల 50 పైసలు పెరిగింది. పెరిగిన కూలి ఒకటి ఏప్రిల్ నెల నుండి అమలు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. బీడీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు బి గోవర్ధన్, ఎండి ముక్రం, ఆది గంగారెడ్డి, అయ్యవారిల లక్ష్మణ్, భాను ప్రసాద్, దీకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల పై కొరడా ఝులిపించిన అధికార యంత్రాంగం

**- రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారతఆహార సంస్థకు బియ్యం అప్పగించని రైస్ మిల్లుల పట్ల జిల్లా అధికార యంత్రాంగం కొరడా ఝులిపించింది. సీఎంఆర్ రైస్ డెలివరీ పర్యవేక్షిస్తున్న అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ మంథని మండలం కూచిరాజ్ పల్లి గ్రామంలో ఉన్న వెంకట సాయి ఇండస్ట్రీస్, మారుతి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులపై ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ప్రభుత్వానికి నష్టం కలిగించారని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ మంథని పోలీస్ స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ అందించిన ఫిర్యాదు మేరకు వెంకట సాయి ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్టనర్ లు బోడ సంపత్ రెడ్డి, సి.హెచ్. అశోక్ కుమార్, పార్ట్నర్లు బోడ సరోజన, సి.హెచ్. స్వర్ణలత లపై, అలాగే మారుతి ఇండస్ట్రీస్ రైస్ మిల్లుల మేనేజింగ్ పార్టనర్ బి.ప్రకాష్ రావు, పార్ట్నర్లు బి .వరప్రసాదరావు, ఎం.సుమన్ కుమార్ లపై పోలీసులు ఐపిసి సెక్షన్ 406, 409, 420 ల కింద కేసు నమోదు చేశారు. 2022-23 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి భారత ఆహార సంస్థకు మంథని మండలం కూచిరాజ్ పల్లి గ్రామంలో ఉన్న వెంకట సాయి ఇండస్ట్రీస్ 8 కోట్ల 50 లక్షల 88 వేల 152 రూపాయల విలువ గల 27 వేల 876.05 క్వింటాళ్ల సిఎంఆర్ రైస్, మారుతి ఇండస్ట్రీస్ 21 కోట్ల 64 లక్షల 5 వేల 173 రూపాయల విలువ గల 70 వేల 893.56 క్వింటాళ్ల సిఎంఆర్ రైస్ మోసపూరిత ఉద్దేశంతో డెలివరీ చేయకుండా ప్రభుత్వాన్ని మోసం చేశారని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తెలిపారు మోసపూరిత ఉద్దేశంతో ప్రభుత్వానికి నష్టం కలిగించేలా వ్యవహరించిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం నిందితుల ఆస్తులు జప్తు చేసి వేలం వేసి ప్రభుత్వ నష్టాన్ని భర్తీ చేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.

# కేటీఆర్ ఇలాకాలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

**- కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మున్సిపల్ కౌన్సిలర్ - 200 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఇలాకాలో పార్టీకి భారీ షాక్ తగిలింది. పార్టీలో సరైన ప్రాతినిధ్యం లేదంటూ మనస్థాపం చెందిన ఆరవ వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి రామానుజం బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి 300 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 300 మంది గుండ్లపల్లి రామానుజం అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పై మాటల తూటాలు కురిపించారు. రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో



కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంతా అవినీతిమయమని ఆరోపించిన కేకే, అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు పై చర్చించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని కేకే మహేందర్ రెడ్డి అన్నారు. కేవలం సాండ్ మాఫియా, ల్యాండ్ మాఫియా, బతుకమ్మ చీరల మాఫియా, గంజాయి మాఫియాలను మాత్రమే కేటీఆర్ పెంచి పోషించారని ఆరోపించారు. బతుకమ్మ చీరల బిల్లులు ఇవ్వకుండా సిరిసిల్ల పద్మశాలి నేతన్నలను కేటీఆర్ మోసం చేశారని విమర్శించారు. తమ హయాంలో గల్ఫ్ పాలసీ తీసుకురాక గల్ఫ్ కార్మికులను కూడా బిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందన్నారు. కేటీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే గల్ఫ్ లో 18 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి తిరిగి వచ్చిన కార్మికులకు 50 లక్షల వంతున సొంత డబ్బులు ఇచ్చి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివప్రసాద్, గోలి వెంకటరమణ,మ్యాన ప్రసాద్,ఎల్లే లక్ష్మీనారాయణ, ఆకునూరి బాలరాజు, అడ్డగట్ల శంకర్, గోనె ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## వన్ టైం స్కీం కింది ఆస్తి పన్ను బకాయిలపై 90%వడ్డీ మాఫీ

**- ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీ. వో నెం. 101 ద్వారా 2022-2023 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నుల బకాయిల పై 90% వడ్డీ మాఫీ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేస్కోవాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పిలుపు నిచ్చారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కు ప్రభుత్వం ఇచ్చిన జీవో ఆదేశాల నేపథ్యంలో గురువారం రోజు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రకటనలో ప్రజలకు వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... నగర ప్రజల పై ఆస్తిపన్నులకు సంబంధించిన వడ్డీ భారం పడకుండా... ఓటిఎస్ వన్ టైం స్కీం కింద గొప్ప అవకాశాన్ని ప్రజల ముందుకు తెచ్చిందన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరం లో నివాస మరియు నివాసేతర ఆస్తుల పన్నుల పెండింగ్ బకాయిల పై 90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ... కేవలం 10 శాతం వడ్డిని చెల్లించే అవకాశం కల్పించిందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో వడ్డీతో ఎవరైనా చెల్లించిన పక్షంలో మీరు చెల్లించిన 90 శాతం వడ్డి రాయితీని తరవాత సంవత్సరం చెల్లించాల్సిన ఆస్తి పన్నులో సర్దుబాటు కూడ చేయడం జరుగుతుందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2020-2021 లో కూడ ప్రభుత్వం 90% వడ్డీ మాఫీ అవకాశాన్ని చాలా మంది ప్రజలు వినియోగించుకొని ఎలాంటి భారం పడకుండ లబ్ధిపొందడం జరగిందన్నారు. నగర ప్రజలు నివాసము మరియు నివాసేతర ఆస్తుల పెండింగ్ బకాయిల ప్రభుత్వం కల్పించిన 90 వడ్డీ మాఫీ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్కోని... మీ యొక్క పన్నుల భారం తగ్గించుకొవడమే కాకుండా నగరపాలక సంస్థ లో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులకు సహకరించా ల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నగర ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకొని మీ యొక్క ఆస్తి పన్నులు చెల్లించాలని కోరారు. ఇలాంటి అవకశాల ద్వారా మీ యొక్క పన్నుల భారం చాలా వరకు తగ్గుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని తప్పకుండ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కరీంనగర్ బస్టాండ్ తనిఖీ చేసిన జోన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జోన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్ కుమార్ కరీంనగర్ బస్టాండ్ తనిఖీ చేశారు. నిజామాబాద్ పాయింట్ పై వున్న బస్సుల రాకపోకలు వివరాలు, ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ప్రయాణికులు కూర్చోవడానికి మరి కొన్ని బెంచీలు ఏర్పాటు చేయమని ఆదేశించారు. మహాలక్ష్మి పథకం వల్ల పెరిగిన రద్దీని తట్టుకోవడానికి ఆయా రూట్లలో అవసరాన్నిబట్టి అప్పటి కప్పుడు బస్సు సర్వీసులు తిప్పాలని, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఇడి వెంట కరీంనగర్ బస్టాండ్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రజనీ కృష్ణ, సూపర్వైజర్ జి.ల్.నారయణ, మలహల్ రావు, సెక్యూరిటీ సిబ్బంది వున్నారు.



## మహాశివరాత్రి ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి



**సూర్య,రాయికల్**

మహాశివరాత్రి పర్వదినం రోజున ఉత్సవాలను ప్రజలకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాయికల్ తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యుం అన్నారు. మండలంలోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకలను నాయకులు, అధికారులు కలిసికట్టుగా పనిచేసి, సమన్వయంతో విజయవంతం చేయాలని ఆయన అన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల అధికారులు ముందస్తుగా ఏర్పాట్లు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రం,ఎంపీడీవో చిరంజీవి,ఎంపీఓ సుష్మ,పంచాయతీరాజ్ ఏ.ఈ.ప్రసాద్, పోలీస్, వైద్య సిబ్బంది,ఎంపీటీసీ మందుల శ్రీనివాస్,కొత్తపేట్,వడ్డెర కాలనీ,మూట పెల్లి గ్రామాల తాజా మాజీ సర్పంచులు రాజేశం గౌడ్,మన్నెగుండ్ల వెంకమ్మ నరసయ్య,బెక్కం తిరుపతి,ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ప్రవీణ్, నాయకులు చింతలపల్లి గంగారెడ్డి,అంజయ్య ఆలయ అర్చకులు రాజేశ్వర్ శర్మ,యువజన సంఘాల నాయకులు,కుల పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జా కేసులో పోలీసుల కస్టడీలో నందెల్లి మహిపాల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కొత్తపల్లికి చెందిన భూమి విషయంలో నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి, అక్రమంగా భూ ఆక్రమణకు పాల్పడ్డ కేసులో నిందితుడిగా ఉన్న నందెల్లి మహిపాల్ ఫిబ్రవరి 20 వ తేదీన అరెస్టు కాబడి జైల్లో ఉన్న విషయం విధితమే. అయితే ఈ కేసుకు సంబంధించిన విచారణ కొరకై కరీంనగర్ కొత్తపల్లి పోలీసులు గురువారం నాడు ఉదయం 10:30 గంటల నుండి, శుక్రవారం ఉదయం 10:30 గంటల వరకు కోర్టు ద్వారా 24 గంటల పోలీస్ కస్టడీలోకి తీసుకున్నారు.నిందితుడిగా ఉన్న నందెల్లి మహిపాల్ నుండి కీలక సమాచారం సేకరించేందుకు పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, ఏకకాలంలో నాలుగు చోట్ల అతనితోపాటు అతడి సహాచరులకు చెందిన జ్యోతి నగర్, శర్మ నగర్, ముకరాంపురలలోని మూడు ఇల్లు ఒక ఆఫీసులో సోదాలు నిర్వహించి, దాదాపు 6 గంటలు శ్రమించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనపరచు కున్నారు. ఇట్టి కేసులో విచారణ ఇంకా కొనసాగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాలుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు

**- రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ ఎస్ఎల్ఎన్ టి శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత ప్రభుత్వ రసాయనాలు,ఎరువులు మంత్రిత్వ శాఖకు చెందిన ప్రధానమంత్రి భారతీయ జనఉషధి,జన కింద ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధ కేంద్రాలను నిర్వహించేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు భారత ప్రభుత్వం అర్హతను కల్పించినదని రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ ఎస్ఎల్ఎన్ టి శ్రీనివాస్ తెలిపారు. గురువారం కరీంనగర్ లో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా 33రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 4629ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు తమ ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.వీటికి 2475సహకార సంఘాలకు భారత ప్రభుత్వం ప్రాథమిక ఆమోదం ఇవ్వటం జరిగిందని డాక్టర్ శ్రీనివాస్ వివరించారు.జన ఔషధ కేంద్రాలుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న సహకార సంఘాలకు ఆయా రాష్ట్రాల కంట్రోలర్ ద్వారా 617డ్రగ్ లైసెన్సులు జారీ చేయబడటం జరిగిందన్నారు.సహకార సంఘాలను ఆర్థికంగా బలవపేతం చేయడానికి కేంద్ర సహకార మంత్రి శాఖ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలలో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు జన ఔషధ కేంద్రాలుగా పని చేయడానికి అర్హతను కల్పించడం జరిగిందన్నారు.తద్వారా వినియోగదారులకు మార్కెట్ ధర కన్నా అతి తక్కువ ధరకు మందులను అందుబాటులోకి తీసుకురావడం, సంఘాలు ఆదాయ వనరులు పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది దీని ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సహకార సంఘాల ద్వారా యువతకు ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందని డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో లేబర్ ఆఫీసర్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం కడుతు న్న ఒక శాతం సెస్ ను 2 శాతానికి పెంచాలని,60 సంవత్సరాలు పైబడిన కార్మికులకు నెలకు 6000 పెన్షన్ ఇవ్వాలని,కేంద్ర కార్మిక సంఘాల ప్రతి నిధులకు రాష్ట్రస్థాయి సలహా బోర్డులో సభ్యులు గా నియమించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న పెన్షన్లను,ఇతర బకాయిలను వెంటనే ఇవ్వాలని అన్నారు. పాండిచ్చేరి ప్రభుత్వం ఇస్తున్న తరహాలో నే తెలంగాణ ప్రభుత్వం దసరా కానుకగా 3000 రూపాయలను ప్రతి భవన నిర్మాణ కార్మికునికి ఇవ్వాలని అన్నారు.కార్మికుల అడ్డాల వద్ద మౌలిక వసతులతో పాటు మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు.ప్రమాదంలో మరణించిన భవన నిర్మాణ కార్మిక కుటుంబానికి 10 లక్షలు, సహజ మరణం పొందితే 5 లక్షలు ఇవ్వాలని అన్నారు.పెళ్లి కానుకగా ఒక లక్ష పెంచాలని,పిల్లల చదువుకై స్కాలర్షిప్ ఇవ్వాలని కోరారు.కార్మికుల కు తంబు ఇంప్రెషన్ ను తొలగించి పాత పద్ధతిలో భవన నిర్మాణ కార్మికుల కు కార్డులు ఇవ్వాలని, అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని అన్నారు.అంతేకాకుండా రేషన్ కార్డులతో పాటుగా సంక్షేమ పథకాల్లో నిర్మాణ కార్మికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, రేషన్ కార్డు ఆధారంగానే చనిపోయిన వారి కుటుంబాలకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ను నిర్ణయించి పూర్తి బెనిఫిట్స్ అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి,పెంట మల్లయ్య,బొల్లె బాబు, నాయకులు మీసం లక్ష్మణ్, ఎల్లల రాజ్యం, కార్మికులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి, చెక్కుల పంపిణి

**సూర్య - కథలాపూర్**

తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఎంపిపి జావ్వాజీ రేవతి ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 59 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు కాగా చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో జెడ్పిటిసి నాగం భూమయ్య, వైస్ ఎంపిపి గంద్ర కిరణ్ రావు, తాహసీల్దారు ఖుతుబ్ బుద్దీన్, డిటి శ్రీనివాస్, ఆర్ ఐ నగేష్, ఎంపిటిసిలు బొడ్డు బాలు,దొప్పాల హైమావతి -జలందర్, మల్యాల రమేష్, పులి హరి ప్రసాద్ లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉత్తమ లక్ష్యాలు సాధించాలి

**- తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యుం**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్ లో గ్రీన్ వుడ్ హై స్కూల్ వీడ్కోలు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. దేశభక్తి, భక్తి,జానపద,సాంస్కృతిక సాంప్రదాయ బద్ధంగా ప్రదర్శించిన ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాహాసిల్దర్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ విభిన్నమైన విలువలతో కూడిన విద్య విధానం అవలంభిస్తు, విద్యార్థులలో విద్యతో పాటు సామాజిక,సాంఘిక సాంస్కృతిక, ఆధ్యాత్మిక దేశం పట్ల భక్తి,భాధ్యత లతో విలువలను నేర్పుతూ,విద్యార్థులకు క్రమ శిక్షణ తో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్ బంగారు బాటలు వేస్తున్న గ్రీన్ వుడ్ హై స్కూల్ యాజమాన్యం విద్యా విధానం అభినందనీయం అని అన్నారు.పురపాలక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు పాఠశాల స్థాయి విద్యనే విద్యార్థులకు కీలకం అని, చిన్నప్పటిని నుండి తల్లి తండ్రులు విద్యార్థులను శ్రద్దతో చదివి పించుకోవాలని అప్పుడే మంచి ప్రయోజకులు అవుతారని ఆయన అన్నారు. తెలుగుకు ఆంగ్ల పాఠశాలలో ప్రాధాన్యత ఇవ్వాలనీ,ప్రైవేట్ పాఠశాలలో ఇంగ్లీష్ విద్యతో పాటు తెలుగు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్ తరలాతో తెలుగు అంతరించే అవకాశం ఉందని ఆంగ్ల మధ్యమ పాఠశాలలో తెలుగు భాషకు కూడ నేర్పాలని వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లావుడ్య సంధ్యారాణి,జెడ్పిటిసి అశ్విని జాదవ్, ప్రెస్ క్లబ్ జే ఏ సి అధ్యక్షులు వాసరి రవి, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్,ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్,సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, పాఠశాల కరస్పాండెంట్ మిట్ట పెల్లి మహేష్ ,హెడ్మాస్టర్ సారాలా రాజేష్,డైరెక్టర్ కాకెర శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్య, చొప్పదండి**



ఎంపీ బండి సంజయ్ రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వాక్యాలు నిరసిస్తూ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల అఖిల్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలో సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలలో పార్లమెంటు పరిధిలో చేసిన అభివృద్ధి ఏంటో బండి సంజయ్ తెలియాజేయాలని, దమ్ము ధైర్యం ఉంటే ఎన్నికల్లో పోటి చేసి గెలువాలి అంతే కాని ఇలా వ్యక్తిగత దూషణలు చేస్తూ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడం సిగ్గు చేటన్నారు. ఆ మాటలను వెనుకకు తీసుకోని పొన్నం ప్రభాకర్ కు క్షమాపణలు చెప్పాలని లేకపోతే ప్రజహిత యాత్ర ను ప్రతి గ్రామం లో ఎన్ ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గుర్రం నీరజ, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కౌన్సిలర్ లు కొట్టే అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య, గుర్రం రమేష్, మావురపు రాములు, మునిగాల సుధాకర్,దుస అనసూయ కైలసపతి, కనుమల్ల రాజశేఖర్, తాండ్ర వేణుగోపాల్, సంబోజి లక్ష్మణ్, ఈ రుకుల్ల సంతోష్, బండారి రాజేష్, గుండెటి విజయ్ కుమార్, కళ్యాణ పు శ్రీనివాస్, యామ తిరుపతి, అజయ్, జహాంగీర్, టోని, సన్ని మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారతమాతకు సేవ చేశా యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చేస్తా

**-రిటైర్డ్ ఆర్మీ కుక్క కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

భారతమాతకు సేవ చేసి యువతను చేరదీసి తన శాయశక్తుల ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చేస్తానని రిటైర్డ్ ఆర్మీ కుక్క కుమార్ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కుక్క కుమార్ మంచిర్యాల జిల్లా నస్పూర్ లో కుమార్ గన్నర్స్ స్పోర్ట్స్ అండ్ డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేశారు. ఇందులో ఆర్మీ నేవీ ఎయిర్ ఫోర్స్ సిఆర్పిఎఫ్ ఎస్ హెచ్ జి డి బి ఎస్ ఎఫ్ ఐ టి బి పి బాక్సింగ్ జిమ్నాస్టిక్ వంటి వాటికి ఉచితంగా శిక్షణను ఇవ్వడం జరుగుతుంది. ఎందరో యువకులకు కుమార్ మార్గదర్శకంగా నిలిచి ఉద్యోగ అవకాశాలు వచ్చేలా వారిని తీర్చిదిద్దారు. ఎలాంటి ఫీజు లేకుండానే బోధనలతో పాటు ఫిజికల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకాడమీ ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి సైన్యంలోకి ఎంపిక ఎలా చేసింది. స్టడీ మెటీరియల్స్ తో పాటు కన్ఫామ్ అయిన అధ్యాపకులచే కోచింగ్ ఇచ్చి అర్హత పొందేలా చేయడం జరుగుతుంది. దేశానికి సేవ చేసేవారు వచ్చి తమ అకాడమిలో చేరాలని కుమార్ కోరారు. పేద యువతకు శిక్షణ ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నానని కుమార్ అన్నారు. మంచిర్యాల పెద్దపల్లి జిల్లాలకు చెందిన యువకులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెండింగ్లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పెండింగ్లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి కార్మిక లోకాన్ని ఆదుకోవాలని బుచ్చన్న యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గురువారం రోజున జిల్లా లేబర్ కమిషనర్ కి, కలెక్టర్ ఏవో సుధాకర్ కి ఆయన అందజేస్తారు. ఫిబ్రవరి 1 2 తేదీల్లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గం తీసుకున్న నిర్ణయం మేరకు ఈరోజు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని లేబర్ అధికారులకు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కటికిరెడ్డి బుచ్చన్నతోపాటు ఎస్ కె సుల్తాన్,సదానందం ఏం వంశీకృష్ణ,రజాక్, సుబ్బారావు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంటెక్ లో గోల్డ్ మెడల్ సాధించిన కోరుట్ల వాసి

**సూర్య కోరుట్ల టౌన్**



సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జార?ండ్ లో ఎంటెక్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన జడల శ్రీనివాస్ గోల్డ్ మెడల్ ను సాధించాడు. పట్టణానికి చెందిన జడల మల్లయ్య- సులోచన దంపతుల రెండవ కుమారుడు శ్రీనివాస్ పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో పదవ తరగతి పి ఆర్ బి ఎం జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. సంగారెడ్డి లోని జె ఎన్ టి యు లో బీటెక్ చదివాడు. అనంతరం సి యు సెట్ ద్వారా ర్యాంక్ సాధించి సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జార?ండ్ రాంచి లో ట్రాన్స్పోర్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం లో క్ లో ఎంటెక్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాడు.

## నూతన తాసిల్దార్ కు శాలువాతో సన్మానం

**సూర్య ఎండపల్లి**

మండల బారాస పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎండపల్లి మండల తాహసిల్దార్ రవికాంత్ ని అలాగే ఉమ్మడి వెల్గటూర్ మండల ఎంపీడీవో రవీందర్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించిన మండల భారాస పార్టీ నాయకులు. మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ప్యాక్స్ చేర్మన్ గూడ రాంరెడ్డి, కో-ఆప్షన్ ఎండీ రియాజ్,గ్రామ శాఖ అధ్యక్షులు గాధం భాస్కర్,అన్నమనేని శ్రీపతి రావు,మ్యాకల అంజయ్య,గంధం తిరుపతి,అరికిల్లా మహేందర్,వనం రమణ, కోడి గంగయ్య, మైలారపు సతీష్,పడిదం వెంకటేష్,దుర్గం క్రిష్ణ, ఇప్పల రాజు కుమార్,గౌరు చిరంజీవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## వరి పంటలో కాండం తులుచు పురుగు నివారణ పై చర్యలు

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని గొర్రగొండ గ్రామంలో ని వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి బి వాణి సందర్శించారు. వరి పంటలో కాండం తొలుచు పురుగు వలన ఎక్కువగా నష్టం జరుగుతుందన్నారు దీని నివారణకు కార్టప్ హైడ్రో క్లో రైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి క్లోరాంత్ర నీలిప్రోల్ 60 %ఎశ్రీ% ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు అలాగే ప్రస్తుతం వాతావరణం లో మబ్బులు ఉండడం వలన వారిలో అగ్గి తెగులు ఆశించే అవకాశంఉందన్నారు దీని నివారణ చర్యల్లోభాగంగా ఐసొప్రోతానిల్ 1.5 ml లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకే లచ్చయ్యఏఈఓ కె ప్రశాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## పేదలను దోచి సంపన్నులకు కట్టబెడుతున్న మోదీ ప్రభుత్వం

**- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ల రాంబాబు**

**సూర్య జగిత్యాల**



కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వ0 పెదవాడిని దోచి సంపన్నులకు కట్టబెట్టి కార్పొరేట్ దారులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని తెలంగాణా భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ల రాంబాబు విమర్శించారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా భవనిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం జగిత్యాల అసిస్టెంట్ లేబర్ కమిషనర్ రాజేశ్వరమ్మ కు తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ అదర్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త భవనిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవనిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించిన మీదటనే ప్రధాని నరేంద్ర మోడీ ఓట్లు అడగాలని లేనిపక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీకి తగిన గుణపాఠం చెప్తామని రాంబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కిరణ్, శ్రీ గాధ దేవదాస్, ఎండి ఉస్మాన్, వెన్న మహేష్, అందే వంశీ, శ్రీనివాస్, గుడిపల్లి ఏడుకొండలు ,చిన్నయ్య, ధర్మయ్య ఎండి ఆఫీజ్ ,నాయక్, వెన్న మనితేజ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

**సూర్య పెద్దపల్లి**



మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జయప్రదం చేయాలని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి .జ్యోతి పిలుపునిచ్చారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మహిళా కార్మికుల జిల్లా సమావేశం పెద్దపల్లి సిఐటియు జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జ్యోతి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళా కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కన్వీనర్ గా వడ్లకొండ నాగమణి, కోకన్వీనర్ చింతల మరియా, సభ్యులు సమ్మక్క, పి సునీత, సుశీల, రమాదేవి, లక్ష్మి, లత, చుక్కమ్మ, పి.లత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని జ్యోతి తెలిపారు.